లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్:
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్:
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్: 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:299 సోమవారం 22-12-2025 పేజీలు : 8 వెల: 3/-
LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ
# మూల స్థంభం





**గుంటూరు, డిసెంబరు 21 : (లక్ష్యం న్యూస్)**

న్యాయ వ్యవస్థకు జిల్లా న్యాయ వ్యవస్థ మూల స్థంభం అని సుప్రీమ్ కోర్టు న్యాయ మూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా అన్నారు. జ్యుడిషియల్ అకాడమీలో నిర్వహించిన "రాజ్యాంగ దృక్కోణం – జిల్లా న్యాయ వ్యవస్థ పాత్ర" (అప్ హెూల్డింగ్ ద కానిస్టిట్యూషనల్ విజన్ – ద రోల్ ఆఫ్ డిస్ట్రిక్ట్ జూడీషియరీ) అనే సెమినార్ లో సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక ఉపన్యాసం చేశారు. ప్రపంచంలోనే భారత న్యాయ వ్యవస్థ అతి పెద్దదని అన్నారు. అనేక దేశాల రాజ్యాంగాల కంటే ఉత్తమ లక్షణాలను కలిగి ఉందన్నారు. న్యాయ వ్యవస్థలో ప్రతి అంశంలో రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలకు అనుగుణంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. క్లిష్టమైన పరిస్థితుల్లోనూ ప్రశాంతంగా, స్థైర్యంగా ఉండాలని సూచించారు. రాజ్యాంగంలో జిల్లా న్యాయ వ్యవస్థకు ఉత్తమ స్థానం కల్పించడం జరిగిందన్నారు. ఉత్తమ న్యాయం అందించడమే న్యాయ వ్యవస్థ ప్రధాన విధిగా గుర్తించాలని సూచించారు. సామాన్యునికి న్యాయం చేరువ కావడానికి న్యాయ వ్యవస్థ పనితీరు మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. న్యాయ స్థానంలో జరిగే విచారణ సామాన్యునికి సైతం అర్థం కావాలని, అప్పుడే న్యాయ వ్యవస్థపై విశ్వాసం, నమ్మకం పెరుగుతుందని చెప్పారు. న్యాయ వ్యవస్థ చట్టానికి, గౌరవానికి వారధిగా పనిచేయాలని అందుకు న్యాయ మూర్తులుగా విలువలు, బాధ్యతలు పాటించాలని, మంచి క్రమ శిక్షణ, న్యాయ పరిజ్ఞానం కలిగి ఉండాలని ఉద్బోధించారు. పోటీ తత్వంలో విజయం సాధించే దిశగా ప్రతి న్యాయ మూర్తి తయారు కావాలని, రోజు రోజుకు పరిజ్ఞానం పెంపొందించుకోవాలని అన్నారు. రాజ్యాంగ విలువలు కాపాడటం ఒకటే విధులలో భాగం కాదని, ప్రతి అంశాన్ని స్పృశించడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుత విధులు నిర్వహణతోపాటు పాత రికార్డులు చదవడం ద్వారాను అపారమైన అవగాహన కలుగుతుందని అన్నారు. తీర్పులు ఇవ్వడం ఒక్కటే న్యాయ వ్యవస్థ ప్రక్రియ కాదని, ఆ తీర్పులో నిబద్ధత ఉండాలన్నారు. తీర్పు ఇవ్వడంలో న్యాయమూర్తి ప్రవర్తన అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. రాజ్యాంగం సూచించిన మార్గదర్శకాలలో శాసన వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, కార్యనిర్వహణ వ్యవస్థ నడవాలని, అది కేవలం న్యాయపరమైన డాక్యుమెంట్ మాత్రమే కాదని స్పష్టం చేశారు. రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఇచ్చిందని చెప్పారు. ఇందులో జిల్లా న్యాయ వ్యవస్థకు సముచిత స్థానం ఉందని, ప్రతి వ్యక్తి మొదటగా జిల్లా న్యాయ వ్యవస్థ వద్దకు మాత్రమే వస్తారని అన్నారు. అనేక తీర్పులు పౌరుల నమ్మకం, విశ్వాసం చూరగొన్నాయని న్యాయమూర్తి చెప్పారు. కేసుల విచారణ చాలా దశల్లో జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రజల హక్కులు కాపాడాలని, సాంకేతికత ఎంత వచ్చినప్పటికీ న్యాయం అనేది మానవతా దృక్పథంపై ఆధారపడిందని అన్నారు. అత్యుత్తమ తీర్పులు (ల్యాండ్ మార్క్ జడ్జిమెంట్) ఇవ్వడం ఒక్కటే పనితీరుకు నిదర్శనం కాదని, రోజువారి వ్యవహారాలను నిబద్ధతతో, పౌరుల నమ్మకం మేరకు పరిష్కరించడంలో ఉన్న సంతృప్తి గొప్పదని వివరించారు. ఇచ్చే తీర్పులు ప్రజలను ఆకర్షించక పోవచ్చని, కానీ ఒక వ్యక్తికి గొప్ప ఉపశమనం కలిగించవచ్చని అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ న్యాయ మూర్తి ప్రశాంతత, నిగ్రహం, ఓపిక, స్థైర్యంతో వ్యవహరించాలని అప్పుడే నిజాయితీ, నిష్పక్షపాత తీర్పులు ఇవ్వగలరని అన్నారు. కొన్ని సమయాల్లో క్లిష్టతరమైన, అతివిశ్వాసంతో కూడిన సాక్ష్యాలు విచారణలో రావచ్చని తెలిపారు. తీర్పులు ఇవ్వడం అంటే వివాదాలను పరిష్కరించడం మాత్రమే కాదని.. న్యాయానికి ఒక మంచి రూపు ఇవ్వడమని అభిప్రాయపడ్డారు. మంచి తీర్పులు ఇచ్చుటకు ఏమి చేయాలో స్పష్టమైన ప్రణాళిక, అవగాహన ఉండాలని ఎటువంటి పరిస్థితుల్లోనే ఆధరాబాధరా తీర్పులు ఇవ్వరాదని చెప్పారు. కనిపించేవి, కనిపించని అనేక కారకాలు ఉండే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో కష్టమైన వైఖరితో ఉండాలని చెప్పారు. రాజ్యాంగం ప్రతి వ్యక్తి నిజ జీవితంలో ప్రతిరోజు చేపట్టాల్సిన అంశాలను పొందుపరచడం జరిగిందని వాటిని ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయిలో అమలు చేసి వారి పాత్రలో కీలకం కావాలని అన్నారు. రాజ్యాంగం ప్రతిక్షణం మా ఒక మంచి మార్గదర్శిగా ఉండాలని, న్యాయమూర్తిగా ప్రమాణం స్వీకారం చేసే రోజున చేసిన ప్రమాణం గుర్తుపెట్టుకోవాలని ఆయన సూచించారు. అన్నిటికంటే మనస్సాక్షి ఎంతో ముఖ్యమైనదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ పాట్రన్ ఆఫ్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ జిల్లా న్యాయవ్యవస్థ న్యాయవ్యవస్థలోకే ముఖ్యమైనదని అన్నారు. జీవించే హక్కు కలిగి ఉండడం అంటే వ్యక్తి జీవించడం ఒకటే కాదని, మంచి జీవనాన్ని గడిపే హక్కు కలిగి ఉండటం అని స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ పనితీరులో ఏమాత్రం అశ్రద్ధ ఉన్న అధికరణ 14,15 ప్రకారం న్యాయాన్ని సక్రమంగా వెలువరించడం సాధ్యం కాదని అన్నారు. రాజీలేని న్యాయ వ్యవస్థను నిర్వహించడంలో ప్రతి ఒక్కరూ ప్రముఖ పాత్ర పోషించాలని కోరారు. రాజ్యాంగాన్ని సక్రమంగా పరిరక్షించుకోవడమే రాజ్యాంగానికి ఇచ్చిన విలువ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి మరియు జ్యుడిషియల్ అకాడమీ బోర్డు ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు జస్టిస్ రవినాథ్ తిల్హారి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి వ్యక్తికి పౌర హక్కులు ఇచ్చిందన్నారు. వీటిని జిల్లా న్యాయ వ్యవస్థ పటిష్టంగా రక్షణ కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారులు పై వచ్చే వివాదాలు చాలా మేరకు సున్నితమైనవని సరైన ప్రక్రియ ద్వారా పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలోనే స్పష్టమైన విధానాన్ని అవలంబించడం ద్వారా కేసుల పరిష్కారంలో రాజ్యాంగ మార్గదర్శకాల మేరకు చేయవచ్చని చెప్పారు. రాజ్యాంగ పీఠికలో ప్రతి పౌరునికి ఆర్థిక, సామాజిక, సౌభ్రాతృత్వం వంటి అంశాలను కల్పించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు, జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ చింతలపూడి పురుషోత్తం కుమార్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తులు, రాష్ట్రంలో వివిధ జిల్లాలో పనిచేస్తున్న న్యాయ అధికారులు పాల్గొన్నారు.

### చంద్రబాబు నాయుడుకు అవార్డు..
# దుబాయిలో వేడుకలు


2




**దుబాయి,నుంచి** తమ ప్రియతమ నేత, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ప్రతిష్టాకర " బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ " అవార్డు లభించినందుకు దుబాయిలో ని తెలుగు దేశంలో శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుకొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. చంద్రబాబు గారికి లభించిన ఈ అవార్డు ఆయన పదే కష్టానికి నిదర్శనం అని అన్నారు. తెలుగు దేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు, ఎన్ టీ ఆర్ లీటరేచర్ కమిటీ చైర్మన్ టీ డి జనార్ధన్ మాట్లాడుతూ.. ఎంతో ప్రతిష్టత్మకమైన ఈ అవార్డు లభించడం.. చంద్రబాబు గారికి నాయకత్వ పటిమకు, పరిపాలన లో అమలు చేస్తున్న విప్లవాత్మక విధానాలకు నిదర్శనం అని అన్నారు. 1995 పునరావృతం కావడం జరుగుతోందని.. అప్పుడు కూడా ఈ విధంగా నే అనేక అవార్డ్స్ వచ్చాయని గుర్తుచేశారు. ఇవన్నీ రాష్ట్ర ప్రతిష్ట పెంచడానికి దోహద పడతాయని.. తద్వారా రాష్ట్రానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు.

### ప్రజలు, దాతల సహకారంతో 29 ఏళ్లుగా
# ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

**– తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు.. 22.64 లక్షల మందికి వైద్య సేవలు**
**– గిరిజనులు ఆరోగ్యంగా ఉండాలనే ఉచిత వైద్య పరీక్షలు**
**– రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో నారా భువనేశ్వరి**
**– ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్& జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో వైద్య శిబిరం**

**రంపచోడవరం, డిసెంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో 29 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల్లో పేద ప్రజలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నామని నారా భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ %డ% జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం యూత్ సెంటర్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆదివారం ఆమె ప్రారంభించారు. ముందుగా సీతపల్లిలో శ్రీగడి బాపనమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి రంపచోడవరం చేరుకున్న భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఆదివాసీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే శిరీషా దేవితో కలిసి ప్రారంభించారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారి వద్దకెళ్లి అందరినీ అప్యాయంగా పలకరించారు. చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. వేదికపై ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


2

**కార్పొరేట్ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం**

ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. 'అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు ట్రస్ట్ ప్రారంభించారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అందించాలని ట్రస్టును ఏర్పాటు చేశారు. చంద్రబాబు అనుకున్న విధంగానే నేను కూడా ట్రస్టీగా ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నాను. వైద్య సేవలు, విద్యా, మహిళా సాధికారతకు ఆలోచన చేసి అందుకు తగ్గ సాయం అందిస్తున్నాం. గిరిజన ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు రంపచోడవరంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఈ వైద్య శిబిరంలో పరీక్షల అనంతరం అత్యవసర సేవలు అందించాల్సి వస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు, ప్రభుత్వ ఆసుపత్రులకు సిఫారసు చేస్తాం. ఈ మహత్తర కార్యక్రమంలో అనేక మంది డాక్టర్లు ముందుకొచ్చి తమవంతు సహకారం అందిస్తున్నారు' అని భువనేశ్వరి అన్నారు.

# నెల్లూరు లో ఎన్టీఆర్ సుజలం సఫలం

**– కార్పొరేట్లను వైసీపీ నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారు**
**– వైయస్ఆర్సీపీ తీరు మారకుంటే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా రావంటు వెల్లడి**
**– నగరంలోని పలు డివిజన్లో ఎన్టీఆర్ సుజల సురక్షిత వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మంత్రి నారాయణ**
**– డివిజన్ కు విచ్చేసిన మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన స్థానిక ప్రజలు ,టిడిపి నేతలు**
**– కూటమి ప్రభుత్వంలో 2 రూపాయలకే 20 లీటర్ల సురక్షిత మంచినీరు అందిస్తున్నాం**
**– నెల్లూరును రోల్ మోడల్ గా మారుస్తా మంత్రి**
**– గత వైసీపీ ప్రభుత్వం మంచినీటి పథకాలను పూర్తిగా నిర్వీర్యం చేపిందని మండిపాటు**

నెల్లూరు ,(లక్ష్యం న్యూస్) వైఎస్సార్సీపీ దిగజారుడు రాజకీయాలకు కేరాఫ్ అని.. టిడిపిలోకి వచ్చి ఉన్న కార్పొరేటర్లను తీసుకెళ్లి తాడేపల్లిలో కండువాలు వేయించిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. కార్పొరేషన్ లో బలం లేకపోయినా వైఎస్సార్ సీపీకి గిల్లికజ్జాలకు దిగిందన్నారు.. మా బలం ఎంతో చూడమని రెచ్చగొట్టారని.. మాకు 41 మంది కార్పొరేటర్ల సంపూర్ణ మద్దతు ఉందన్నారు ...కార్పొరేటర్లను వైఎస్సార్సీపి నేతలు బెదిరించి భయపెట్టే ప్రయత్నం చేశారని ఆయన మండిపడ్డారు.. వాళ్ళ కవ్వింపు ధరణితో మా నాయకులు జాగ్రత్త పడ్డారన్నారు... క్యాంపులు పెట్టాల్సిన అవసరం మాకు లేదన్నారు . వైఎస్సార్ సీపీ తీరు మారకుంటే భవిష్యత్తులో 11 సీట్లు కూడా రావని మంత్రి నారాయణ తెలిపారు.ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ముఖ్య లక్ష్యమనితెలిపారు..

# గ్రీన్ ఎనర్జీకి రాయలసీమ అత్యంత అనుకూలం

**– ప్రతీ వినియోగదారునికి 24 గంటల నిరంతరాయ సరఫరా**
**– పీఎం సూర్యఘర్ కు విస్తృత ప్రచారం కల్పించాలి**
**– సూర్యఘర్, కుసుమ్ పథకాలతో విద్యుత్ చార్జీల ఊరట**
**– ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్**

**తిరుపతి (లక్ష్యం న్యూస్)**

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తిరుపతి నగరంలో పర్యటించారు. ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో ఎస్.ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఎనర్జీ ఎగ్జిబిషన్‌కు హాజరైన మంత్రి, విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలను ఆసక్తిగా తిలకించారు. ఇంధన పొదుపు, గ్రీన్ ఎనర్జీ, స్మార్ట్ టెక్నాలజీలపై ఆధారపడి రూపొందించిన ప్రాజెక్టుల వివరాలను విద్యార్థులు స్వయంగా మంత్రికి వివరించారు. విద్యార్థుల్లో కనిపించిన సృజనాత్మకతను మంత్రి ప్రశంసిస్తూ, భవిష్యత్తు ఇంధన రంగానికి ఇవి దిశానిర్దేశకంగా నిలుస్తాయని అన్నారు. ఎగ్జిబిషన్ సందర్భంగా పీఎం సూర్యఘర్, కుసుమ్, స్మార్ట్ మీటర్ల ప్రాజెక్టులను మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ పథకాలకు మరింత విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కట్టుబడి ఉందని, కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు ఇన్నోవేషన్ హబ్‌ను తీసుకొచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇంధన రంగంలో నూతన ఆలోచనలతో ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్విజ్, వక్తృత్వం, వ్యాసరచన పోటీల్లో విజేతలకు మంత్రి బహుమతులు అందజేశారు. అనంతరం నిర్వహించిన ముగింపు సభలో మంత్రి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోల్చితే గ్రీన్ ఎనర్జీ అభివృద్ధికి రాయలసీమ అత్యంత అనుకూలమైన ప్రాంతమని పేర్కొన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ జిల్లాల్లో సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులను ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేస్తున్నామని, పగటిపూట ఉత్పత్తయ్యే సౌర విద్యుత్‌ను బ్యాటరీ స్టోరేజ్ సిస్టం ద్వారా భద్రపరిచి అవసరానికి వినియోగిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి వినియోగదారుడికి 24 గంటల నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా కరెంట్ బిల్లులను తగ్గించుకోవచ్చని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సబ్సిడీ కూడా అందుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తిరుపతి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ శాఖ చేపడుతున్న ప్రాజెక్టులను విద్యార్థులు సందర్శించేలా అనుమతి ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తూ, విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటీ, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




## జర్నలిజం లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు సి.ఆర్ మీడియా అకాడమీ ప్రయత్నాలు చేస్తున్నాం అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్

**రామచంద్రపురం డిసెంబరు 21. (లక్ష్యం న్యూస్)**

జర్నలిజం లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు సి.ఆర్ మీడియా అకాడమీ ప్రయత్నాలు చేస్తున్నామని అకాడమి చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అన్నారు. రామచంద్రపురం వి. ఎస్.ఎం ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో రెండోరోజు ఆదివారం జరిగిన పునశ్చరణ తరగతులు కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ద్రాక్షారామం పత్రికా విలేఖరి శ్రీ రమేశ్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పునశ్చరణ తరగతుల నిర్వహణ ఇందులో భాగమని ఆయన చెప్పారు. రెండోరోజు నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖులు, సీనియర్ జర్నలిస్టులు ద్వారా నిర్వహించే పునశ్చరణ తరగతుల అంశాలను అవగాహన చేసుకోవడానికి ప్రయత్నించాలని ఆయన కోరారు. నేర్చుకోవాలనే తపన కలిగివుండడమే జర్నలిస్టుగా మనల్ని నిలబెడుతుందని ఆయన అన్నారు. "క్రైమ్ రిపోర్టింగ్ లో మెలకువలు" అంశంపై శ్రీ శ్రీశైలం రమేష్ మాట్లాడుతూ సమాజం రెండో పార్శ్వాన్ని ఎత్తి చూపేవి "క్రైమ్ వార్తలు" అన్నారు. వీటివల్ల సమాజానికి పరోక్షంగా మేలు జరుగుతుందని అన్నారు. మంచి పదాలతో ఆసక్తికరంగా రాస్తే పాఠకులు చదువుతారని అన్నారు. మైనర్ల నేరవార్తలు రాసేటప్పుడు వారి పేర్లను రాయవద్దని ఆయన సూచించారు. డెవలప్మెంట్ జర్నలిజం అంశం పై మాట్లాడిన డా. జి కొండలరావు అభివృద్ధిని వివరించడం కూడా జర్నలిజంలో భాగమే నన్నారు. ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా మనదేశానికి ప్రపంచంలో గుర్తింపు వుందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటిరంగాల్లో చోటు చేసుకున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు రేడియో, దూరదర్శన్ లు ప్రజలకు వివరించాయన్నారు. "ఫీచర్ రైటింగ్" (వార్తా కథనాలు) రాసే విధానాన్ని సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య వివరించారు. ప్రతీ విషయాన్ని దృశ్యంగా వివరించడమే "కథ" అని అన్నారు. మనవల్ల యేమవుతుందిలే అనే భావన వదిలిస్తే, మనలో సృజనాత్మకత పెరుగుతుందని ఆయన అన్నారు. అధ్యయనాన్ని పెంచుకోవడం వల్ల సబ్జెక్ట్ లపై అవగాహన పెరుగుతుందని అన్నారు.
జర్నలిస్టులు, డెస్కు మధ్య సమన్వయం చాలా అవసరమని "డెస్కుతో సమన్వయం– రూరల్ రిపోర్టింగ్ లో మెలకువలు" అంశం పై మాట్లాడిన డెస్క ఇన్చార్జి దేవగళ్ళ రామకృష్ణ పేర్కొన్నారు. కరోనా అనంతరం పేజీల సంఖ్య తగ్గడం వల్ల వార్తల సంఖ్య తగ్గిందని ఆయన తెలిపారు. జర్నలిస్టులు రాసే ప్రత్యేక కథనాలు వారి శైలిని ప్రభావితం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. పునశ్చరణ తరగతుల ముగింపు సందర్భంగా జర్నలిస్టులకు సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్, సీనియర్ పాత్రికేయులు శ్రీ ఎం. శ్రీరామమూర్తి సర్టిఫికెట్ లు అందజేశారు.



## గంజాయి కి దూరంగా ఉండాలి: డీఎస్పీ జనార్దన్ రావు



తెనాలి డిసెంబరు 21 ( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో ) గంజాయి కి దూరంగా, సత్ప్రవర్తంతో ఉండాలని, జీవితాలు పాడు చేసుకోవద్దని, తెనాలి డిఎస్పి బి. జనార్దన్ రావు అన్నారు. ఆదివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద, ఆయన సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్ప్రవర్తనతో ఉంటే, కేసులను పారదర్శకంగా చూసి, తగు చర్యల ద్వారా కేసుల నుండి బయట పడవచ్చని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని, అన్నారు. గంజాయి ముఠాపై పోలీసు నిఘా నిరంతరం ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా ఊరుకునేది లేదని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐలు మల్లికార్జునరావు, ఎస్. సాంబశివరావు, రాములు నాయక్, నాయిబ్ రసూల్, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యమే లక్ష్యం..

## పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా ముందడుగు

### - పోలియో రహిత ఆంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేయాలి: శానం రవికుమార్



**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో బి అండ్ జి హ్యూమన్ రైట్స్ %డ% యాంటీ కరప్షన్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి అండ్ జి హ్యూమన్ రైట్స్ సౌత్ ఇండియా చైర్మన్ శానం రవికుమార్ మాట్లాడుతూ, రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యమని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు పోలియో చుక్కలు అత్యంత కీలకమని, ప్రతి తల్లిదండ్రుడు తమ పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.ప్రభుత్వం చేపడుతున్న పల్స్ పోలియో కార్యక్రమాలు ప్రజల సహకారంతోనే విజయవంతమవుతాయని ఆయన తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి చిన్నారి పోలియో చుక్కల నుంచి మిగిలిపోకుండా స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం రవికుమార్ ఉందన్నారు. బి అండ్ జి హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ భానుచందర్ మాట్లాడుతూ, పోలియో నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే తమ సంస్థ ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు తమ వంతు సహకారం కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డా. సతీష్ ఎం పి హెచ్ ఓ దుర్గాప్రసాద్,బి అండ్ జి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్లర్ యనమాల లూథియా పాల్గొని పోలియో వ్యాధి నివారణపై వివరించారు. ఏఎన్ఎంలు డి. సుజాత , డి. సీతామహాలక్ష్మి కె. రజినీ, అంగన్వాడీ టీచర్ ఎం. మేరీ తేరేజమ్మ, తదితరులు పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మంగళగిరి రూరల్ పరిధిలో నాకాబంది

### - వాహనాలపై విస్తృత తనిఖీలు

- నాలుగు వాహనాలు సీజ్, మూడు డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు
- ప్రజాభద్రతే లక్ష్యంగా మంగళగిరి రూరల్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్



**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

డ్రంక్ అండ్ డ్రైవ్‌కు చెక్, అక్రమ వాహనాలపై కొరడా గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజాభద్రత, చట్ట పరిరక్షణ లక్ష్యంగా పలుచోట్ల వాహనాలపై విస్తృత తనిఖీలు చేపట్టినట్లు మంగళగిరి గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు, గుంటూరు నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సిహెచ్ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంగళగిరి రూరల్ పరిధిలోని ఎన్.ఆర్.ఐ జంక్షన్, ఆత్మకూరు జంక్షన్, డాన్ బాస్కో స్కూల్ జంక్షన్ ప్రాంతాలలో వాహనాలు, కార్లను నిలిపివేసి పత్రాలు, రికార్డులను సైతం సవివరంగా తనిఖీ చేసినట్లు ఎస్ఐ తెలిపారు. తనిఖీల్లో చట్టవిరుద్ధంగా నడుస్తున్న నాలుగు వాహనాలను గుర్తించి స్వాధీనం చేసుకోగా, మద్యం సేవించి వాహనాలు నడిపిన మూడు కేసులను నమోదు చేసి సంబంధిత వాహనాలను సీజ్ చేసినట్లు వివరించారు.రహదారులపై ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా, అక్రమాలు, నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఇలాంటి నాకాబందీలు, వాహనాల తనిఖీలు కొనసాగిస్తామని ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ స్పష్టం చేశారు. ప్రజలు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన పత్రాలు వెంట ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన హెచ్చరించారు.ఈ తనిఖీలలో మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది నిర్వహించారు.



**గుంటూరు సిటి,డిసెంబర్ 21 (లక్ష్యమ్ న్యూస్)...21-12-2025 "కేంద్ర మంత్రి ...మరియు గుంటూరు పార్లమెంట్ సభ్యులు...డా" పేమ్మసాని చంద్రశేఖర్... " కోవెలమూడి రవీంద్ర (నాని)గారు మేయర్ గుంటూరు నగర పాలక సంస్థ...గౌరవ ప్రజాప్రతినిధులతో కలిసి...28వ డివిజన్ హౌసింగ్ బోర్డ్ కాలనీ %ఖూఎజ% ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నన్నారు**

# సంస్కరణల పేరుతో సర్కారు విద్యలో సంక్షోభం.

**-ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం.**
**-యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా**
**- సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకవర్గాలు సంక్షోభంలోకి నెట్టేస్తున్నాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా విమర్శించారు.**







**మైదుకూరు డిసెంబర్,21 (లక్ష్యం న్యూస్):** ఆదివారం ఉదయం మైదుకూరులోని స్థానిక డిసిఎల్ కళ్యాణమండపంలో నిర్వహించిన యుటిఎఫ్ 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. అంతకుముందు ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి డిసిఎల్ కళ్యాణ మండపం వరకు ఉపాధ్యాయులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అనంతరం ఎస్టీఎఫ్ఐ పతాకాన్ని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మి రాజా, యుటిఎఫ్ పతాకాన్ని ఆ సంఘ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ ఆవిష్కరించారు.

అనంతరం జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి లక్ష్మీరాజ మాట్లాడుతూ సంస్కరణల అమలు పేరుతో పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతలనుండి క్రమేపి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే పాఠశాలల్లో నిరంతరం ఉపాధ్యాయుని బోధనా సమయాన్ని హరిస్తూ, బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తున్నారన్నారు. పాలకవర్గాలు విద్యారంగాన్ని ప్రయోగశాలగా మార్చి వింతైన వినూత్న పద్ధతులలో నిరంతరం ఉపాధ్యాయులను వేధిస్తున్నారని ఆరోపించారు. పాలకుల విధానాల ఫలితంగా పేదవాడికి విద్య అందని ద్రాక్షాలా, అంగడి సరుకుగా మారిందన్నారు. గుత్త పెట్టుబడిదారీ సంస్థల అడుగులకు మడుగులొత్తుతూ విద్యను ప్రైవేటీకరిస్తున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ లక్ష్యం అని పేర్కొంటూనే ప్రభుత్వ విద్యకు పాతరేస్తున్నదని దుయ్యబట్టారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక ప్రణాళిక పేరుతో హడావిడి సృష్టిస్తూ సెలవులు లేకుండా చేసి ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల పరీక్షలను, మూల్యాంకన విధానాన్ని ఒక ప్రహసనంగా మార్చివేసి గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు.యుటిఎఫ్ ప్రచురణల విభాగం రాష్ట్ర చైర్మన్ ఎం.హనుమంతరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం, ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కి ఇప్పుడు ఉద్యోగులను విస్మరించడం దుర్మార్గమన్నారు. 2002 జూలై మాసం నుండి 12వ పిఆర్సీ ని అమలు చేయాల్సినప్పటికీ, రెండున్నరేళ్లయినా దాని ఊసే లేదన్నారు. ఉద్యోగుల ఆర్థిక బకాయిల చెల్లింపులో మీనమేషాలు లెక్కిస్తున్నారని విమర్శించారు. అధికారంలోకొచ్చిన ఆరు మాసాల్లోగా బకాయిల చెల్లింపులకు చర్యలు చేపడతామని ఆర్భాటంగా ప్రకటించిన కూటమి పెద్దలు ఇప్పటివరకు కేవలం 8500 కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. మిగిలిన 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టతే లేదన్నారు. సకాలంలో డిఎ చెల్లింపులు చేపట్టకపోతే ఉద్యోగులు ఎలా బ్రతుకుతారంటూ ప్రతిపక్షంలో మొసలి కన్నీరు కార్చిన కూటమి నేతలు నేడు మూడు డీఏలను చెల్లించకుండా కాలయాపన చేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఉద్యోగుల జీవన్మరణ సమస్య అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసే విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం ఏంటని ఆయన నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ప్రకటించుకునే పాలకులు ఉద్యోగుల విషయంలో మొండిగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ఉద్యోగులు కూడా ప్రజలలో భాగమనే విషయాన్ని గుర్తెరగాలని ఆయన హితవు పలికారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి ఉపాధ్యాయుల మెడ పై టెట్ కత్తిని వేలాడదీయడం సబబు కాదన్నారు. సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయడంలో కాలయాపన చేయడం సరికాదన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పాలకవర్గాలు చిత్తశుద్ధి చూపకపోతే పోరాటాలతోనే సమాధానం చెబుతామన్నారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వ విధానాల వల్ల సగటు ఉపాధ్యాయుడు ఆందోళనలో కొనసాగుతున్నాడన్నారు. విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి కృషి చేయకుండా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేసే కార్యక్రమాలను నిరంతరం రూపొందించి అమలు చేసే పనిలో ఉన్నారన్నారు. ఇలాంటి విధానాలను ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు విడనాడాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.చంద్రశేఖర్, యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి, ట్రెజరర్ కె.నరసింహారావు, జెవివి మాజీ రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వి.శివ కుమార్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు సి.శ్రీనివాసులు, సి.వి.రమణ, కె.చెన్నయ్య, కె.మురళి కృష్ణ, బి.ప్రసన్న లక్ష్మి, ఎస్.ఎజాస్ అహమ్మద్, టి.శివ ప్రసాద్, ఈ.బాల జోజి, ఎ.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.క్రిష్ణా రెడ్డి, సిపిఎస్ జిల్లా కన్వీనర్ సి.సుదర్శన్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు, దాతల సహకారంతో 29 ఏళ్లుగా

# ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలు

(మొదటిపేజీ తరువాయి )

**ప్రజలు, దాతల సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు విజయవంతం**

ట్రస్ట్ ఏర్పాటు చేశాక రెండు తెలుగు రాష్ట్రాల్లో 16,365 హెల్త్ క్యాంపులు నిర్వహించి 22.64 లక్షల మంది వైద్య సేవలు అందించామని భువనేశ్వరి అన్నారు. వైద్య పరీక్షల అనంతరం రూ.22.97 కోట్ల విలువైన మందులను బాధితులకు పంపిణీ చేశామన్నారు. 'మారుమూల ప్రాంతాల్లో కూడా సేవలు అందించాలని 2,083 మొబైల్ క్యాంపులు ద్వారా వైద్య సేవలు అందించాం. అలాగే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనాథ పిల్లలను కూడా చదివిస్తున్నాం. 2,113 మంది అనాథలకు విద్యను అందించడమే కాకుండా వారికి అవసరమైన అవసరాలు తీర్చుతున్నాం. పేదపిల్లలకు రూ.3.5 కోట్లు స్కాలర్ షిప్‌లతో పాటు మరో 4,297 మంది కాలేజీ విద్యార్థులకు రూ.2.70 కోట్లు ఆర్థిక సాయం అందించాం. వైజాగ్, హైదరాబాద్, తిరుపతి, రాజమండ్రిలో 4 బ్లడ్ బ్యాంకులు ద్వారా 5 లక్షల యూనిట్లు సేకరించి 9.18 లక్షల మందికి రక్తం అందించాము. ఇదంతా ప్రజలు సహకారం, దాతల సహకారంతోనే సాధ్యమైంది. ట్రస్ట్ తరపున ఏ కార్యక్రమం చేపట్టినా దాతలు ముందుకొస్తున్నారు. పేదల కోసం ట్రస్ట్ ఖర్చు చేస్తున్న నిధులకు దాతలు సహకారం అందిస్తున్నారు. దాతలు మాపై ఉంచిన నమ్మకమే మా బలం' అని భువనేశ్వరి తెలిపారు.

**ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు : ఎమ్మెల్యే శిరీషాదేవి**





వెనకబడ్డ తమ ప్రాంతంలో ఇన్ని రకాల ఉచిత సేవలు అందించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో సికెల్ సెల్ వ్యాధి ఎక్కువగా ఉందని, ఈ వ్యాధికి రక్తం ఎక్కిస్తూనే ఉండాలని తెలిపారు. ఈ నేపథ్యంలో రంపచోడవరంలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని భువనేశ్వరిని కోరగానే సానుకూలంగా స్పందించారని తెలిపారు. 'ఎన్టీఆర్ ఒకప్పుడు ఈ ప్రాంతంలోనే బస చేశారు. గిరిజనుల జీవన పరిస్థితులు చూసి జీడి మామిడి మొక్కలు అందించి ప్రోత్సహించారు. అరకులో కాఫీ పంటలు ఎలాగో ఇక్కడ జీడి ఫేమస్. ఉండటానికి ఇళ్లు, తినడానికి తండి, కట్టుకోవడానికి బట్ట అందించారు. కిలో బియ్యం రెండు రూపాయలకు పేదలను దృష్టిలో పెట్టుకుని చేసిన కార్యక్రమమే. ఆదివాసీలకు ఎన్టీఆర్ బతుకుదెరువు చూపించారు' అని ఎమ్మెల్యే మిరియాల శిరీషా అన్నారు. మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ...ఏజెన్సీలో ఉచిత వైద్య క్యాంప్ ద్వారా సేవలు అందించడం సంతోషంగా ఉందన్నారు. వరదల సమయంలో భువనేశ్వరి తల్లిలా మనల్ని ఆదుకున్నారని, మెడిసిన్, దుప్పట్లు, కూరగాయలు, నిత్యావసరాలు ట్రస్ట్ తరపున అందించారని తెలిపారు.

**మెగా వైద్య శిబిరంలో ఉచితంగా 12 రకాల వైద్య సేవలు**

వైద్య శిబిరంలో 12 రకాల ఉచిత సేవలను అందించారు. జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, ఫ్లాలజీ, ఆర్థోపెడిక్స్, యూరాలజీ, ఆంకాలజీ డెర్మటాలజీ, పల్మనాలజీ, కంటి, దంత చికిత్సలు, మహిళా, పిల్లల వైద్యం వంటి 12 రకాల సేవలను భువనేశ్వరి ప్రారంభించారు. జీఎస్ఆర్ న్యూరో ఆసుపత్రి డాక్టర్ల ద్వారా న్యూరాలజీ, మెదడు, వెన్నుపూస, నరాల సేవలను కూడా ప్రారంభించారు. న్యూట్రిఫిల్ ద్వారా జీవన శైలి, హైజీన్, మధుమహం, రక్తపోటు, పోషకాహార మార్గదర్శకాలు, పిల్లల వృద్ధి, బరువు, పోషకాహారం పరీక్ష వంటి వాటిపై నిపుణులైన డాక్టర్లు ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి పెద్ద ఎత్తున స్థానికులు తరలివచ్చారు.

## చంద్రబాబు నాయుడుకు అవార్డు..

# దుబాయిలో వేడుకలు




(మొదటిపేజీ తరువాయి )

ఈ కార్యక్రమాన్ని ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పి.వి. రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఐ టీడీపీ - యూఏఈ కార్యావర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోటుకూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపి రెడ్డి, ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇంచార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూదన్ కల్లూరి, మోహన్ మురళి ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా నిర్వహించడం లో కీలక పాత్ర పోషించారు.

### దుబాయ్‌లో 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకావిష్కరణ

దుబాయ్‌లో నిర్వహించిన తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, రాజకీయ కార్యదర్శి శ్రీ టి.డి. జనార్దన్ మరియు విక్రమ్ పూల రూపొందించిన 'ఎన్టీఆర్ సజీవ చరిత్ర' పుస్తకంతో పాటు దాని ఆడియో ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా శ్రీ టీడీ జనార్ధన్ మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ అపూర్వమైన వ్యక్తిత్వాన్ని స్మరిస్తూ, 1984 నాటి కీలక రాజకీయ పరిణామాలను గుర్తు చేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని, పోరాట పటిమతో జీవితంలో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు.ఎన్టీఆర్ సినీ రాజకీయ రంగాల్లో చేసిన కృషిని, ఆయన నెలకొల్పిన ఉన్నత ప్రమాణాలను ప్రస్తావించారు. ఆంధ్రదేశానికి ఎంతోమంది ముఖ్యమంత్రులు పాలించిన అందరికి గుర్తుండిపోయేది ఒక్క ఎన్టీఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలుగునాట రాజకీయాల్లో ఎన్టీఆర్ ముందు ఎన్టీఆర్ తర్వాత అన్నట్టుగా పాలనా సాగిందని చెప్పారు. ఎన్టీఆర్ శత జయంతిని పురస్కరించుకుని తాము ఎన్టీఆర్ సిద్ధాంతాలను, %చీ=% భావజాలాన్ని ముందుతరానికి, తర్వాత తరానికి తెలియజెప్పాలని ఉద్దేశ్యంతో కమిటీ ఏర్పాటు చేసామని అందరి సహకార సమన్వయంతో ఎన్టీఆర్ పై పలు పుస్తకాలు వెలువరిస్తున్నామని ప్రత్యేకంగా అన్న ఎన్టీఆర్ యూట్యూబ్ ఛానల్ ఏర్పాటు చేశామని భవిష్యత్తులో ఇంకా ఎన్నో కార్యక్రమాలు చేపడతామని, ఎన్టీఆర్ పేరుని అజరామరం చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రవాసాంధ్ర వ్యాపారవేత్తలు పి.వి. రమణ మూర్తి, నల్లూరి శేషయ్య, రవి గుత్తా, శ్రీనివాసరావు నార్ల విజయవంతంగా నిర్వహించారు.అలాగే ఎన్ఆర్ఐ టీడీపీ %-% యూఏఈ కార్యవర్గానికి చెందిన అధ్యక్షులు విశ్వేశ్వరరావు మోతుకూరి, ఉపాధ్యక్షులు నిరంజన్ కాచర్ల, ప్రధాన కార్యదర్శి వాసు పొడిపి రెడ్డి, ట్రెజరర్ రాజా రవి కిరణ్ కోడి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరి కల్లూరి, మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్ దారపనేని, గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు ఖాదర్ బాషా షేక్, సింగయ్య రామినేని, సురేంద్ర బెజవాడ, మధుసూధన్ కల్లూరి, మోహన్ మురళి ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

# జిల్లాలోని 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ భవిష్యత్తులో ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకుండా నివారించేందుకు రెండు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తల్లిదండ్రులకు పిలుపు







**మచిలీపట్నం చల్లపల్లి డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**

ఆదివారం ఉదయం పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నగరంలోని చిలకలపూడి శ్రీ పాండురంగ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలకు వారి పేర్లను ఆప్యాయంగా అడుగుతూ పోలియో చుక్కలు వేశారు. జిల్లా కలెక్టర్ తన సతీమణి పృథ్వి, కుమారుడు సముద్ర తో కలిసి వచ్చి చిన్నారులందరితోపాటు తన కుమారునికి తానే రెండు పోలియో చుక్కలు వేయడం చెప్పుకోదగ్గ విశేషం. ఈ సందర్భంగా ఎస్వీ పబ్లిక్ పాఠశాలలో చదువుతున్న 5 సంవత్సరాల మీనాక్షి తన తల్లి మహాదశ భాగ్యలక్ష్మి తో కలిసి పోలియో కేంద్రానికి రాగా ఆ చిన్నారికి పోలియో చుక్కలు వేస్తూ జిల్లా కలెక్టర్ దంత సమస్య ఉన్నట్లు గుర్తించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆ పాప వివరాలు అడిగి తెలుసుకుని ఆ పాపకు వెంటనే దంత వైద్యునికి చూపించి సరైన వైద్యం అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఏమి జరిగిందో తనకు మరలా తెలియజేయాలని డిఎంహెచ్వో, వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1,45,588 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలు ఉన్నారన్నారు. అందులో గ్రామీణ ప్రాంతాల్లో 1,08,487 మంది, పట్టణ ప్రాంతాల్లో 37,101 మంది పిల్లలు ఉన్నారన్నారు. అందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఇందుకోసం జిల్లాలో 1,153 పోలియో కేంద్రాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, సచివాలయాలలో ఏర్పాటు చేశామన్నారు ఎవరైనా పోలియో చుక్కలు ఈ ఆదివారం వేయించ లేకపోతే 22, 23 తేదీలలో సోమ, మంగళవారాల్లో కూడా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తారన్నారు. ఎవరైనా సరే వీలు లేక పోలియో చుక్కలు వేయించుకోని వారు వైద్య సిబ్బంది ఇంటింటికి వచ్చినప్పుడు తప్పకుండా పోలియో చుక్కలు వేయించుకొని చిన్నారుల బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. పోలియో చుక్కలు వేయించుకోకపోతే భవిష్యత్తులో పిల్లలకు అంగవైకల్యం వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, డిఐఓ డాక్టర్ ప్రేమ్ చంద్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధి డాక్టర్ ఎం అచ్యుత్, వైద్యాధికారి డాక్టర్ శ్రావ్య మునిసిపల్ మాజీ కౌన్సిలర్ కొట్టే వెంకటరావు పలువురు వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. అలాగే అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి మండలం రామానగరం వైద్య ఆరోగ్యశాఖ సబ్ సెంటర్లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురిటి గడ్డ వైద్యాధికారి డాక్టర్ విజయరావు ఏఎన్ఎం శ్రీదేవి ఎం ఐ హెచ్ ఓ పావని ఆశలు నాగలక్ష్మి ప్రశాంతి రేఖ లతో పాటు తదితరులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు అలాగే లక్ష్మీపురం పంచాయతీ సర్పంచ్ కొల్లూరు కోటేశ్వరరావు రామానగరం సబ్ సెంటర్లో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేశారు చల్లపల్లి మండల పరిధిలోని అన్ని పంచాయతీ కార్యాలయాలు వద్ద అంగన్వాడి పాఠశాల వద్ద బస్టాండ్ లో పల్స్ పోలియో కార్యక్రమాలను నిర్వహించి ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఆశ అంగన్వాడి లు పాల్గొన్నారు మచిలీపట్నం మండలం బందరు మండల పరిధిలోని చిన్నాపురం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ప్రేమ్చంద్ పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు మండల పరిధిలోని చిలకలపూడిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి యుగంధర్ పాల్గొని పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేశారు ఈ సందర్భంగా పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు

# పోలియో రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యం : జవ్వాది

- చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం
- పెదవడ్లపూడి పిహెచ్సీలో పోలియో చుక్కలు కార్యక్రమం ప్రారంభం




**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)** రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ తెలిపారు. ఆదివారం మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) నందు నిర్వహించిన పోలియో చుక్కలు కార్యక్రమాన్ని మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చిన్నారులకు పోలియో చుక్కలు వేయించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జవ్వాది మాట్లాడుతూ, పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి నుంచి చిన్నారులను రక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు బాధ్యతగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, రాష్ట్రాన్ని పూర్తిగా పోలియో రహితంగా మార్చేందుకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్న వయసులోనే నివారణ చర్యలు చేపట్టడం ద్వారా భవిష్యత్ తరాలను సురక్షితంగా తీర్చిదిద్దవచ్చని అన్నారు. పోలియో నివారణ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది కృషి అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తేనే ఇటువంటి కార్యక్రమాలు విజయవంతమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదల రమేష్ బాబు, బొర్రా శ్రీకాంత్... వైద్యాధికారులు, నర్సులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంగళగిరిలో దారుణం...

## -మైనర్ బాలికపై నలుగురు యువకుల లైంగిక దాడి



**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

ఓ మైనర్ బాలిక (16) పై నలుగురు యువకులు లైంగిక దాడికి పాల్పడిన ఘటన మంగళగిరిలో ఆలస్యంగా వెలుగుచూసింది. సేకరించిన వివరాల ప్రకారం... మంగళగిరి నగరానికి చెందిన ఓ మైనర్ బాలిక గత రెండు రోజుల క్రితం రాత్రి సమయంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణకు చేరుకుంది. అదే సమయంలో అక్కడే ఉన్న నలుగురు గుర్తు తెలియని యువకులు మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి నమ్మించి ఆటోలో ఎక్కించుకుని నగరంలోని ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకువెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ తరువాత బాలిక ఇంటికి చేరుకుని జరిగిన ఘటనపై తల్లిదండ్రులకు తెలపడంతో వారు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మైనర్ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. మైనర్ బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి అనంతరం హోమ్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో

## మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- విశాలమైన క్రీడా ప్రాంగణంలో అట్టహాసంగా ప్రారంభమైన క్రికెట్ పోటీలు**
**- ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి**
**- పాల్గొన్న ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్**
**- నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్**
**- క్రికెట్ పోటీలతో సందడిగా మారిన నారా లోకేష్ క్రీడా ప్రాంగణం**
**- నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్**
**- గెలుపొందిన విజేతలకు రూ.10 లక్షల విలువైన బహుమతులు ప్రధానం**
**- నారా బ్రాహ్మణికి పెద్ద ఎత్తున స్వాగతం పలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహిళలు, కూటమి నాయకులు**



**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

జనవరి 23న రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఆదివారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నారా బ్రాహ్మణి, ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్, నియోజకవర్గ కూటమి నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకోని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ క్రికెట్ పోటీలతో క్రీడా ప్రాంగణం సందడిగా మారింది. జనవరి 21 వరకు జరిగే ఈ పోటీలకు విశాలమైన మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. వందలాది మంది కూర్చొని తిలకించేలా ఏర్పాట్లు చేశారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 21 సినిమాలు చేశాను. మంత్రి నారా లోకేష్ గారన్నా, క్రికెట్ అన్నా నాకు చాలా ఇష్టం. ఏపీ ఎంతో అభివృద్ధి చెందుతోంది. అన్ని రంగాలలో ఏపీ ముందుకు వెళుతోంది. 128 జట్లతో పోటీలను నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మంగళగిరిలో జరుగుతున్న అభివృద్ధి చూస్తుంటే ఆనందంగా ఉందన్నారు. నారా బ్రాహ్మణికి 'బిజినెస్ టుడే మోస్ట్ పవర్ ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్ అవార్డు' రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అందరూ కలిసి నారా బ్రాహ్మణికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మన మంగళగిరి-మన లోకేష్ అంటూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ మంత్రి నారా లోకేష్ ను తమ సొంత వ్యక్తిగా భావిస్తున్నారని చెప్పారు. రాజ్యసభ సభ్యులు సానా సతీష్ మాట్లాడుతూ... నియోజకవర్గంలోని యువతను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ ఎంతో ఖర్చుతో కూడిన క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని చెప్పారు. గతేడాది కూడా పెద్ద ఎత్తున టోర్నమెంట్స్ నిర్వహించారన్నారు. మంత్రి నారా లోకేష్ క్రీడలను ప్రోత్సహించడం వలనే మంగళగిరి నుంచి కేపీ సాయి రాహుల్ ఆంధ్ర జట్టులో ఆడుతున్నారని, అలాగే పావని అనే మహిళ కూడా ఆంధ్ర జట్టులో ఆడుతున్నారని చెప్పారు. మంగళగిరి నుంచి ఇద్దరు ఆంధ్ర జట్టుకు ఎంపిక కావడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి టోర్నమెంట్స్ అన్ని నియోజకవర్గాలలో జరిగే విధంగా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు, నిర్వహకులను అభినందించారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మండల, పట్టణ అధ్యక్షులు, కూటమి నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి

## టీడీపీ నాయకులు రంగిశెట్టి నరేంద్ర



**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని టీడీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర (బాబి) అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగరంలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన పోలియో బూత్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రంగిశెట్టి నరేంద్ర మాట్లాడుతూ...ఈ రోజు నుంచి మూడు రోజులపాటు నగరంలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. పోలియోరహిత నగరంగా మంగళగిరిని నిలిపేందుకు అందరూ బాధ్యత తీసుకోవాలన్నారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు ఇంటింటికి తిరిగి ఎవరైనా చిన్నారులకు వారి తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించకుండా ఉంటే అటువంటి 0-5 సంవత్సరాలలోపు చిన్నారులను గుర్తించి పోలియో చుక్కలు వేయాలన్నారు. అవసరమైతే మొబైల్ బూత్ ల ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

# హృదయపూర్వక శుభాకాంక్షలు



**గుంటూరు డిసెంబర్ 21 (లక్ష్యం న్యూస్)**

గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా పిల్లి మాణిక్యరావు గారిని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా, గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం (డీసీఎంఎస్) చైర్మన్ వడ్రాణం హరిబాబు గారు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నాయకత్వం వహించాలని ఆకాంక్షించారు. అలాగే పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లే దిశగా ఆయన కృషి మరింత ఫలప్రదంగా సాగాలని కోరుతూ, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.



# నెహ్రూనగర్ లో పల్స్ పోలియో 2 వేసి ప్రారంభించిన గట్ల అరుణ కుమారి కోటిరెడ్డి

మాచర్ల ఇంచార్జ్ : 21 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)

నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల టౌన్ నెహ్రూనగర్ 1.2 వార్డు లో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క చిన్నారులకు పోలియో చుక్కలు వేయించుకోవాలని, రెండు పోలియో చుక్కలు అంగ వైకల్యాన్ని నివారిస్తుందని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియోనుండి రక్షిస్తుందని తెలియజేశారు...ఈ కార్యక్రమంలో 1.2.3.4 వార్డు టీడీపీ నాయకులు గట్ల కోటిరెడ్డి నరమాల వెంకటేశ్వర్లు. ఉప్పుతోళ్ల పిచ్చయ్య ఆవుల వెంకటేశ్వర్లు. తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో



గుంటూరు సిటి,డిసెంబర్ 21 (లక్ష్యం న్యూస్):ఈ రోజు అనగా 21-12-2025, ఆదివారం ఉదయం స్థానిక ల28వ డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీ నందు మన కేంద్ర మంత్రి మరియు పార్లమెంటు సభ్యులు శ్రీ పెమ్మసాని చంద్రశేఖర్ గారు,రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీ డెగల ప్రభాకర్ గారు గుంటూరు నగర మేయర్ శ్రీ కోవెలమూడి రవీంద్ర (నాని)గారు, గుంటూరు నగర కమీషనర్ శ్రీ పులి శ్రీనివాసులు గారు, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి షేక్ సజీలా గార్ల చేతులమీదుగా 5సంవత్సరముల లోపు పిల్లలకు పల్స్ పోలియోలి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పోరేటర్లు,వైద్య సిబ్బంది, నగర పాలక సంస్ధ అధికారులు,కూటమి ప్రభుత్వ నేతలు,టిడిపి,జనసేన,బిజేపి నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# పోలియోను తరిమేద్దాం - కలెక్టర్




**బాపట్ల బ్యూరో డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
పోలియోను బాపట్ల జిల్లా నుంచి తరిమి వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. పోలియో రహిత భారత్ దేశం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్. తెలిపారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం రైల్వే పేట ప్రాథమిక పాఠశాలలో ఆదివారం రిబ్బన్ కత్తిరించి కలెక్టర్ ప్రారంభించారు. చిన్నారులకు ఆయనే స్వయంగా పోలియో చుక్కలు వేసి, గుర్తునికూడా వేశారు. ఈ కార్యక్రమం జయప్రదంగా సాగితే దేశంలో ఎక్కడ పోలియో లేకుండా అంతం చేయవచ్చన్నారు. దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందు వేస్తున్నట్లు వివరించారు. రెండు చుక్కల పోలియో మందు వేయడం ద్వారా చిన్నారుల జీవితాలను కాపాడగలమన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,315 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 1.45లక్షల మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం అన్నారు. జిల్లాలో జయప్రదంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయడానికి ఆదివారం ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ప్రజలకు అర్థమయ్యేలా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ కుటుంబ సమేతంగా పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు చేరుకుని సతీమణి భూమిక చంద్రలాలీతో కలిసి ఆయన కుమారుడు బెవిన్ కిరాయు కు పల్స్ పోలియో చుక్కల మందు వేయించారు. ఇలాగే ప్రతి పిల్లవాడికి తల్లిదండ్రులు ఇద్దరు కలిసి వెళ్లి పోలియో చుక్కల మందు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, ఆర్డీఓ పి గ్లోరియా, ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్, తహసిల్దార్ షాలీమా, తదితరులు పాల్గొన్నారు.

# కలమల్ల తొలి తెలుగు శిలాశాసనానికి ప్రపంచ ప్రాచుర్యం తీసుకువస్తాం..!

**- స్వర్ణ భారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీప వెంకట్‌లి**
**- తెలుగు శిలా శాసనం" నమూనా (రెప్లిక) స్థూప ఆవిష్కరణకు హాజరైన**
**- మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. త్రివిక్రమరావు విక్రమ్ పూల**




కడప బ్యూరో డిసెంబర్, 21(లక్ష్యం న్యూస్) : కలమల్ల లోని తొలి తెలుగు శిలాశాసనంను ప్రపంచ ప్రాచుర్యం లోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని, భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించే బాధ్యత అందరిపై ఉందని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు తనయ, స్వర్ణ భారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీప వెంకట్ పేర్కొన్నారు.ఆదివారం కడప సిపి బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం, కేంద్ర గ్రంథాలయంలో జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు మానసపుత్రిక "స్వర్ణభారత్ ట్రస్ట్" సౌజన్యముతో కీ.శే.డా. జానమద్ది హనుమచ్ఛాస్త్రి "బ్రౌన్ శాస్త్రి"శతజయంతి (1925–2025) సంవత్సర సందర్భంగా ఏర్పాటు చేసిన తొలి "తెలుగు శిలా శాసనం" నమూనా (రెప్లిక) స్థూపాన్ని స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఇమ్మణ్ణి దీపా వెంకట్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం అక్కడి బ్రౌన్ శాస్త్రి శీతల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇమ్మణ్ణి దీపావెంకట్ తో పాటు. మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. త్రివిక్రమరావు (విక్రమ్ పూల) సభా అధ్యక్షులుగా యోగివేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి గౌ౹౹ఎం ఆచార్య బి.రాజశేఖర్,అధ్యాపకులుప్రముఖ రచయిత చిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ కలమల్ల ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు వర్మ వంశీకులు పివిఎల్ఎన్ రాజు బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా.జి. పార్వతి హాజరయ్యారు.
కార్యక్రమంలో దీపా వెంకట్ మాట్లాడుతూ తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తి నిచ్చిందన్నారు.తన తండ్రి జిల్లా పర్యటన అనంతరం కలమల్ల తెలుగు శాసనంను ప్రపంచానికి చాటి చెప్పే అవకాశం కల్పించినందుకు గర్వంగా ఉందన్నారు. శిలాశాసన నమూనాను తమ ట్రస్టు ద్వారా సిపి బ్రౌన్ గ్రంథాలయంలో నెలకొల్పడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. తెలుగు భాషను, సాహిత్యం పట్ల అవపోసనం చేసుకునే స్ఫూర్తిని ఇచ్చింది.. తన తండ్రి వెంకయ్య నాయుడే అన్నారు.రాజకీయ విధుల్లో భాగంగా అయిన వెంట నడిచిన ప్రయాణము, ఆయనకు అందించిన సహకరమే.. తన బాషా, సాహిత్య సేవ చేసే అవకాశము కలిగిందన్నారు. మన సంస్కృతి, సంప్రదాయం, మాతృ బాషను గౌరవించడం వంటి తనా తండ్రి సుగుణాలు ఎంతో స్ఫూర్తినిచ్చాయన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా గత నాలుగేళ్లుగా తెలుగు భాష విశిష్ట అధ్యయన కేంద్రాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు రెండున్నర లక్ష ఉచిత విద్య సదుపాయాలు, అంతే కాకుండా 6 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సదుపాయం కల్పించడం జరుగుతుందంటే సమాజమాలో ఇంకా సేవాభావం, ఆదరణ పరిణాళిస్తుందని గుర్తు చేశారు.జీర్ణోవర్ధరణ స్థితిలో ఉన్న కలమల తెలుగు శిలాశాసనం అభివృద్ధికి స్వర్ణ భారతి ట్రస్ట్ ద్వారా ప్రాచుర్యం లోకి తీసుకునే అవకాశాన్ని కల్పించిన చానమతి సాహితీ పీఠం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.బ్రౌన్ గ్రంథాలయ,సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ సామాజిక సేవకు మారుపేరు అయిన దీపా వెంకట్ భారత 13వ ఉపరాష్ట్రపతిముప్పవరపు వెంకయ్య నాయుడు తనయ అన్న గుర్తింపు మాత్రమే కాక ఆయన మానసపుత్రిక "స్వర్ణభారత్ ట్రస్ట్" మేనేజింగ్ ట్రస్టీగా సామాజిక సేవలో ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందరన్నారు. ఎంఏ ఆర్థిక శాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించిన ఆమె స్వర్ణభారతి ట్రస్ట్ ద్వారా లక్షలాది మందికి విద్యా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. దేశ విదేశ స్థాయిలో ఎన్నో అవార్డులు అందుకున్న ఆమే మదర్ మదర్ థెరిస్సాకు మరో రూపంగా చెప్పవచ్చన్నారు. సామాజిక గ్రామీణాభివృద్ధిలో ఎలాంటి రాజకీయ రంగులు లేకుండా నిరాడంబర సేవానిరతితో ముందడుగులేస్తున్న ఆమె ఆశయం స్వర్ణ భారతికి హారతులు అందిస్తోందన్నారు.
అధికార భాషా సంఘం అధ్యక్షులు త్రివిక్రమ్ పూల మాట్లాడుతూ తెలుగు భాషా ఔన్నత్యాన్ని, తెలుగు శిలా శాసనాన్ని ప్రాచుర్యంలోకి తీసుకువచ్చే సత్కార్యంలో భాగస్వాములైన స్వర్ణభారతి ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ దీపా వెంకట్ గారి సేవలు అమూల్యమైనవన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. తెలుగు భాష ఔన్నత్యం, తెలుగు భాష తీయదనం, కడప జిల్లా కళా సాహిత్య విశిష్టతను పంచుకున్న స్వర్ణభారతి ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. ఒక విదేశీయుడు మన రాష్ట్రానికి వచ్చి మాతృ బాషా తెలుగు భాషకు కృషిచేసిన మహెూన్నతుడికి శతకోటి అభినందనలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రంలో అధికార భాషను పరిరక్షించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తనపై ఉంచిన బాధ్యతను 100% అమలయేలా కృషి చేస్తానన్నారు.భవిష్యత్తులో కడప జిల్లాలో వెలసిన మొదటి తెలుగు శిలాశాసన నమూనాను సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయం అన్నారు.అనేక అంశాలలో కడప జిల్లా విశ్వ విఖ్యాతిగాంచిన విషయం తెలిసిందే అయితే కలమల్ల తెలుగు శిలాశాసనం యజ్ఞవల్క స్మృతి అన్న రాచరిక చరిత్రక పురాణాల్లో ప్రస్తావితం అయిందన్నారు.కలమల తొలి తెలుగు శాసనం మొట్టమొదటిగా మద్రాసులోని తెలుగు మహాసభల్లో 1914 సంవత్సరంలో వెలుగులోకి తీసుకురావడం జరిగింది. తదనంతరం వారి పరిశోధనల ఆధారంగా పలు రకాల గ్రంథాలను ప్రచురించడం జరిగిందన్నారు. అపురూపమైన శిలాశాసనంను సంరక్షించుకునేందుకు ఒక షెడ్ ను ఏర్పాటు చేయాలని.దీపా వెంకట్ ని కోరారు.అలాగే కలమల్ల శాసన రక్షణతో పాటు కలమల్ల గ్రామాన్ని భాషా పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని, కలమల్ల తెలుగు శిలాశాసనంను ప్రపంచ గుర్తింపు తీసుకువచ్చేందుకు కృషిచేయాలని కోరారు.కార్యక్రమంలో ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ విగ్రహాన్ని దీపావెంకట్,పరిశీలించారు. అనంతరం సి.పి.బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా గ్రంధాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెలకట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైవియు రిజిస్ట్రార్ పద్మ, వంటేరు శ్రీనివాసులు, పలువురు ప్రముఖులు యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు, భాష, సాహితీవేత్తలు, బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ తొలగింపు పై పోరాటాల నిర్వహిస్తాం.



**- జీ రామ్ జీ అమలుతో పేదలకు ఇక కరువు వలసలే....!**
**- గాంధీ హంతకులు గాంధీ పేరు కొనసాగిస్తారా...!**
**- ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి**

**కడప బ్యూరోడిసెంబర్,21 (లక్ష్యం న్యూస్):**
గాంధీనే చంపిన వారు ఆయన పేరును, ఆ పేరు మీద ఉన్న పథకాలను ఎలా కొనసాగనిస్తారు! ఎలాగోలా ఇన్ని ఏళ్ళు భరించిన బిజెపి ప్రభుత్వం అసలు స్వభావాన్ని నేడు బయటికి తెచ్చిందని అందులో భాగమే ఈరోజు మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేశారని, దీనివల్ల గ్రామీణ పేద ప్రజలకు మళ్లీ కరువు రోజులు దగ్గరపడ్డాయని పేద ప్రజలకు తీరని నష్టం బిజెపి ప్రభుత్వం చేసిందని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు.ఆదివారం ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ2005లో యూపీఏ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని, 2006, 07 లో 200 జిల్లాలలో 2008, 09 సం, దేశమంతా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొని వచ్చి పేదల కరువును, ఆకలిని తీర్చిందన్నారు.20 సంవత్సరాల తరువాత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా రద్దుచేసి ఆ స్థానంలో,విబీ-జీ రామ్ జీ గ్యారంటీ వికసిత్ భారత్ రోజ్ గర్ అజీవిక మిషన్) అనే పేరుతో కొత్త పథకాన్ని బిజెపి తీసుకొచ్చిందని ఇది పూర్తిగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోనే ఉంటుందని, ఈ పథకంపై సర్వహక్కులు బిజెపి చేతల్లో ఉంటాయని ఇది కొనసాగాలన్న మూసేయాలన్న వారి దయ దక్షిణాలపై ఇది నడుస్తుందన్నారు.గతంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి 90% శాతం కేంద్ర ప్రభుత్వం వస్తే! 10%, రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకొని పనులను సజావుగా నడిపేవారని, ఇప్పుడు సవరణ పేరుతో 40% రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే గాని! మిగిలిన 60% శాతం కేంద్ర ప్రభుత్వం ఇవ్వదని ఈ రకంగా వెనకబడిన లోటు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రాలు దీనిని కొనసాగించ లేవని ఆ కారణం చేత ఈ పథకాన్ని పూర్తిగా తుడిచి పెట్టే ఆలోచన బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు.2005లో ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు రైతులతో మేధావులతో ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో సంవత్సరం పాటు దీనిపై చర్చించి సమగ్రమైన పథకాన్ని నాడు రూపొందిస్తే నేడు ఒకే రోజులో ప్రవేశపెట్టడం ఆమోదించడం అన్ని జరిగిపోయాయని, మోడీ ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విమర్శించారు.ఈ పథకాన్ని ఎలాగైనా రూపుమాపలని 10 సంవత్సరాల కిందటే ప్రణాళికలు తయారు చేసుకున్న బిజెపి క్రమక్రమంగా నిధులను తగ్గిస్తూ వచ్చారని 2020, 21 సం లో ఒక లక్ష 11 వేల కోట్లను కేటాయిస్తే, 2024, 25 80 వేల కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంటున్న అన్నారు. పేదలకు నష్టం చేసే ప్రభుత్వానికి పస్తులుంచే ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం సకరించడం సిగ్గుచేటని ఇప్పటికే ఎంతో లోటు బడ్జెట్లో ఉంటూ నెల నెల జీతాలను సక్రమంగా చెల్లించలేని కూటమి ప్రభుత్వం,విబీ-జీ రామ్ జీ పథకానికి ఎలా మద్దతు ఇచ్చారని, రేపటి రోజున 40% ఈ పథకానికి డబ్బులు చెల్లించ గలవా ఆ పథకాన్ని,కొనసాగించగలవ అని ఆయన ప్రశ్నించారు.ఈ ఉపాధి హామీ వచ్చింది మొదలుకొని రాయలసీమ ప్రాంతంలో కరువులు తగ్గాయని ఈ పథకాన్ని రద్దు చేయడం ద్వారా తిరిగి కరువులు వలసలు ఆకలి దరిద్రం నిరుద్యోగం అన్ని పెరుగుతాయని ఆయన తెలియజేశారు.బిజెపి చేసిన ఈ కుట్రను రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 15 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా జాతాలు నిర్వహించి గ్రామీణ పేద ప్రజలకు ఈ విషయాలన్నిటిని తెలియపరుస్తామని వారిలో చైతన్యాన్ని నింపుతామని జనవరి 5వ తేదీన కడప కళాక్షేత్రం నందు వేల మందితో సభను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్ సి పి నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్ తస్లీమ్ ప్రతాపరెడ్డి విజయ్ కుమార్ వెంకటేష్ గంగన్న ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు చుక్కల వాక్సిన్ తో ఆరోగ్యకరమైన జీవితం
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

మాచర్ల ఇంచార్ : 21 డిసెంబర్ (లక్ష్యం న్యూస్):రెండు చుక్కల పోలియో నివారణ వాక్సిన్ తో చిన్నారులకు ఆరోగ్యకరమైన జీవితం ప్రసాదించవచ్చునని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. ఆదివారం పట్టణంలోని గౌడ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాన్ని ఆయన సందర్శించారు. అక్కడ అందుతున్న వాక్సినేషన్ తీరును పరిశీలించి, చిన్నారులకు పోలియో చుక్కలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.., పోలియో ఒక తరాన్ని శారీరకంగా కుంగదీసిందన్నారు. ప్రపంచ స్థాయిలో వాక్సినేషన్ అందుబాటులోకి వచ్చిన తరవాత ఈ వ్యాధిని సమగ్రంగా నివారించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్యారోగ్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవంతముగా పల్స్ పోలియో కార్యక్రమం




**గుంటూరు సిటీ , డిసెంబర్ 21 (లక్ష్యం న్యూస్)**
ఈరోజు గుంటూరు నగరం 13వ వార్డులో పల్స్ పోలియో కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మంత్రి వెంకటేశ్వరరావు, కొలసాని శివ నాగేశ్వరరావు,నరేష్ మరియు కార్పొరేటర్ సంకూరి శ్రీనివాసరావు తో కలిసి వార్డులోని 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో డ్రాప్స్ వేయడం జరిగింది.

# పల్స్ పోలియో విజయవంతం చేయండి



**చీరాల డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
పోలియో రహిత దేశ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్య పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 7 గంటలకు చీరాల గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ నందు బాలలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇవాళ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పోలియో చుక్కలు ఇవ్వబడతాయనీ. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలు మరియు ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలియో బూత్‌లు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.రాష్ట్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరు తమ పిల్లలను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి పోలియో చుక్కలు వేయించుకోవాలనీ ఇది పిల్లల భవిష్యత్తును రక్షించడానికి చాలా అవసరం అని ఎమ్మెల్యే తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక అధికారులు తమ సహకారాన్ని అందిస్తున్నారు. కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్, దోగుపర్తి వెంకట సురేష్, రామిరెడ్డి, గొర్ల నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు నిత్యవసరాలు పంపిణీ



**బాపట్ల బ్యూరో డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
మొంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన నిరుపేదలైన ఎస్టి కుటుంబాలకు నెస్లీ కంపెనీ నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం అభినందనీయమని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు.తుపాను బాధితులకు నెస్లీ కంపెనీ తనవంతు చేయూతనందించడం ఆహ్వానించదగిన పరిణామమని జిల్లా కలెక్టర్ అన్నారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదివారం ప్రారంభించారు. తుపానుకు దెబ్బతిన్న జిల్లాలోని 600 ఎస్టీ కుటుంబాలకు 13 రకాల నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. నిరుపేదలైన ఎస్టీలను గుర్తించి బాధిత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేయాలని తెలిపారు. రైల్వే పేటలో 65 కుటుంబాలకు నిత్యవసరాలను అందించడం జరిగింది. మున్ముందు ఈ కంపెనీ మరిన్ని సేవలు అందించాలని అభిలాషించారు. కార్యక్రమంలో ఆర్డీవో పి గ్లోరియా, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి అబ్బులు, ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, నెస్లీ కంపెనీ అధికారి వసీమ్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆయువు పల్స్ పోలియో
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**వెల్దుర్తి : 21 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్ )**
ప్రాణాంతకమైన పోలియోను పారదోలి, చిన్నారుల ఆయువుకు పల్స్ పోలియో ఆరోగ్యప్రధాయనిగా మారిందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఆదివారం మండలంలోని వెల్దుర్తి, ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో శిబిరాలను సందర్శించి, పిల్లలకు పోలియో వాక్సిన్ చుక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., సమాజంలో పోలియో మహమ్మారి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో కృషి చేస్తున్నాయని వివరించారు. పోలియో వంటి రుగ్మతలపై ఉద్యమించడం వంటి చర్యలు మంచి ఫలితాలను ఇస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నింగి నుండి నిఘా డ్రోన్ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ

- కడప నగరంలో గంజాయి, నిషేధిత మత్తు పదార్థాల సేవనం అసాంఘిక కార్యకలాపాలపై స్పెషల్ డ్రైవ్
- అనుమానిత ప్రాంతాల్లో స్పెషల్ పార్టీలతో విస్తృత దాడులు
- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



కడప బ్యూరోడిసెంబర్,21 (లక్ష్యం న్యూస్)

(లక్ష్యం న్యూస్):కడప నగరంలో గంజాయి నిషేధిత మత్తు పదార్థాల సేవనం, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. స్పెషల్ పార్టీ సిబ్బందితో పాటు అత్యాధునిక డ్రోన్ కెమెరాలను వినియోగిస్తూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు.కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు, కడప డి.ఎస్.పి ఎ.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కడప వన్ టౌన్ సి.ఐ చిన్నపెద్దయ్య ఆధ్వర్యంలో కడప వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దాడులు కొనసాగుతున్నాయి.గంజాయి సేవనం బహిరంగ మద్యపానం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉన్నఅనుమానిత ప్రాంతాల్లో కడప సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ సిబ్బందితో కలిసి పోలీసులు విస్తృత తనిఖీలు చేపడుతున్నారు.డ్రోన్ కెమెరాల ద్వారా నింగి నుంచి నిఘా ఉంచుతూ నేలపై పోలీస్ సిబ్బంది రంగంలోకి దిగి అనుమానితులను జల్లెడ పడుతూ గుర్తించే చర్యలు తీసుకుంటున్నారు.అనుమానిత ప్రాంతాల నుంచి పారిపోతున్న వ్యక్తులను డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తించి పట్టుకుని, వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.ఆదివారం బుగ్గవంక పరీవాహక ప్రాంతం గుర్రాల గడ్డ రాయల్ థియేటర్, రవి థియేటర్ వెనుక ప్రాంతం, నారాయణ కాలేజ్ పరిసరాలు తదితర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ తరహా స్పెషల్ డ్రైవ్‌లు నిరంతరం కొనసాగుతాయని కడప డి.ఎస్.పి శ్రీ ఎ. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# జన్మదినం - రక్తదానం - పండ్లు పంపిణీ








**చీరాల డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా చీరాల వైయస్సార్సీపి శ్రేణులు సంబరాలు నిర్వహించి సేవా కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా స్థానిక గడియార స్తంభం సెంటర్లో బర్తడే కేక్ ను కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.పిదప రక్తదాన శిబిరంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు రక్తదానం చేశారు.చీరాల నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు కార్యక్రమాలు నిర్వహించినట్లు పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. ముందుగా వైయస్సార్సీపి శ్రేణులు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చీరాల పట్టణ అధ్యక్షుడు యాతం మేరి బాబు, బాపట్ల జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు వాసిమళ్ళ వాసు బీసీ సెల్ అధ్యక్షులు గవిని శీను, చీరాల నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, మండల పార్టీ, అధ్యక్షులు, అనుబంధ విభాగాల కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సంక్రాంతి నాటికి రోడ్ల అభివృద్ధి తో పాటు ఆర్టీసీ బస్ సర్వీసులను పునః ప్రారంభించాలి .



**మొవ్వ, డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**

మండలంలో 2026 జనవరి సంక్రాంతి నాటికి రోడ్లన్నిటిని అభివృద్ధి చేసి కానుకగా ప్రజలకు అందిస్తామని స్థానిక ఎమ్మెల్యే గారు ప్రకటించటం సంతోషకరం. అలాగే మొవ్వ మండలంలో దళితపేటల కు వెళ్లే జడ్పిటిసి రోడ్లు శిథిలావస్థకు చేరి రోడ్లు పై నడవాలంటే ఇబ్బంది కరం గా తయారై ఉన్నాయి. వాటిని కూడా అభివృద్ధి పరచాలని సిపిఎం మొవ్వ మండల కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. అలాగే గత ప్రభుత్వం కాలంలో చినముత్తేవి గ్రామం అయినంపూడి డ్రైనేజీ పై ఉన్న వంతెన పాడైపోయినది. తాత్కాలికంగా అప్పటి ప్రభుత్వం రిపేర్ చేసిన మళ్ళీ దానిపై ఉన్న రేకులు కృంగి పోవటంతో ఈ సంవత్సరం లో తిరిగి వంతెనపై రేకులను మరమ్మతులు చేయటం జరిగినది. ఈ వంతెన పై కాలేజీ బస్సులు, రొయ్యల కంపెనీల బస్సులు ఇసుక ట్రాక్టర్లు రాకపోకలు కొనసాగించుకున్నాయి. వంతెన పూర్తిస్థాయిలో నిర్మాణం జరగనందున ఆర్టీసీ సర్వీసులు గత రెండు సంవత్సరాల నుంచి నిలిచిపోవడంతో నిడుమోలు, మంత్రి పాలెం, అవిరిపూడి, పాలంకిపాడు, చిన ముత్తేవి, కారకంపాడు తదితర ఆరు గ్రామాల ప్రజలకు ఆర్టీసీ బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడటం ప్రజాప్రతినిధులం దరికీ తెలిసిన విషయమే. స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి, ఆరు గ్రామాల సర్పంచులు గత రెండు సంవత్సరాల నుంచి ప్రజానీకం పడుతున్న ఇబ్బందులపై నోరు మెదకపోవటం శోచనీయం. ఇప్పటికైనా తమ పదవి కాలాలు ముగిసేలోపు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి ఆర్టీసీ బస్సులు పునరుద్ధరణ కోసం కృషి చేయాలని సిపిఎం పార్టీ కోరుచున్నది.గౌరవనీయులైన ప్రస్తుత ఎమ్మెల్యే గారు మండలంలో సంక్రాంతి నాటికి రోడ్ల అభివృద్ధి చేసి ఇచ్చే కానుక తో పాటు ఈ ఆరు గ్రామాల ప్రజానీకం సంవత్సరాల తరబడి అటు మచిలీపట్నానికి ఇటు మండల కేంద్రానికి వెళ్లడానికి ప్రజలు, కాలేజీ విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్ని కావు ,ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందికరంగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. ఆటోల కోసం గంటల తరబడి నిరీక్షణ చేయాల్సి వస్తుంది. కావున ఇప్పటికైనా మచిలీపట్నం ఆర్టీసీ డిపో ద్వారా మొవ్వ మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించి ఆరు గ్రామాల ప్రజానీకం ఇబ్బందులు తొలగించి సంక్రాంతి నాటికి బస్సు సౌకర్యం కల్పించేలా కృషి చేయాలని సిపిఎం మండల కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.అభినందనలతో

# 12 పిఆర్సి కమిషన్ నియమించి 30% ఐ ఆర్ ప్రకటించాల్సిందే

## -డైరీ మరియు స్టిక్కర్ ఆవిష్కరణ సందర్భంగా పిఎస్టియు డిమాండ్.

**కడప బ్యూరో డిసెంబర్, 21 (లక్ష్యం న్యూస్):**

కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ పిఆర్సి మరియు ఐ.ఆర్ ఇస్తామని ప్రకటించి ఉద్యోగులను ఉపాధ్యాయులను మరియు పెన్షనర్లకు ఇవ్వకపోవడం దగా చేయడమే అని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 12పిఆర్సి కమిషన్ నియమించి 30% ఐ ఆర్ ప్రకటించాల్సిందే అని మాజీ ఎమ్మెల్సీ పోచం రెడ్డి సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం ఆదివారం కడప శాంతినికేతన్ స్కూల్లో జిల్లా అధ్యక్షులు పీ.వీ. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగినది.ఈ సందర్భంగా ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026వ సంవత్సరపు డైరీని మరియు స్టికర్ కాలెండర్ ని మాజీ ఎమ్మెల్సీ పోచంపల్లి సుబ్బారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి రాష్ట్ర గౌరవాధ్యక్షులు పి.సి.రెడ్డన్న ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి రామాంజనేయరెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎస్. మునిరెడ్డి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.వి. సుబ్బారెడ్డి గాజుల నారాయణరెడ్డి తదితరులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్ రెడ్డి,మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపల సిపిఎస్ విధానాన్ని సమీక్షించి దాని రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విధానాన్ని తీసుకొని వస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వం 18 నెలల కాలం గడిచిన తర్వాత అయినా సిపిఎస్ పై సమీక్ష చేయకుండా కాలయాపన చేస్తుందని ఇప్పటికైనా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అంతేకాక నెల నెలా ఒకటో తారీకు జీతాలు చెల్లిస్తామని చెప్పి పదవ తారీకు వచ్చినా చెల్లించక పోవడం ఉద్యోగులను ఇబ్బందులు గురి చేయడమే అని ఇప్పటికైనా సకాలంలో జీతాలు అందించాలని డిమాండ్ చేశారు.అలాగే పదవీ విరమణ చెందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ మరియు సరెండర్ లీవ్ గత 18 నెలల కాలంగా చెల్లించకపోవడం దురదృష్టం అని వెంటనే చెల్లించాలని అన్నారు.రాష్ట్ర గౌరవాధ్యక్షులు పిసి రెడ్డన్న మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు 31 వేల కోట్ల బకాయిలను దశలవారుగా చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గాజులపల్లి నారాయణరెడ్డి మాట్లాడుతూ డి ఎ అరియర్స్ వెంటనే జిపిఎఫ్ ఖాతాలకు చెల్లించాలి అలాగే పెన్షనర్లకు మరియు సిపిఎస్ ఉద్యోగులకు నగదుగా వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలనీ విద్యార్థులనుఉపాధ్యాయులను మానసిక వేదనకు గురి చేయవద్దు అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ విద్యా సంస్కరణలు చేసేటప్పుడు మేధావులను ఉపాధ్యాయ సంఘాలను ఉపాధ్యాయుల,అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని చేయాలనీ అన్నారు.రాష్ట్ర కార్యదర్శి ఎస్ ముని రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి యాక్షన్ ప్లాన్ విద్యార్థులకు నష్టపరిచే విధంగా ఉంది. ఉపాధ్యాయ సంఘాల, సైకాలజీ ప్రొఫెసర్ల మరియు ఉపాధ్యాయుల అభిప్రాయం తీసుకుని




పని దినాల్లోనే ఉండాలనీ అన్నారు. వైయస్సార్ కడప జిల్లా అధ్యక్షులు పీ.వీ. సుబ్బారెడ్డి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు "టెట్" లేకుండా చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొని వచ్చి పార్లమెంటులో చట్టం చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. పెన్షనర్లకు గతంలో మాదిరిగానే క్వాంటం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు.జిల్లా సిపిఎస్ కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్య కమిటీ రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పూనుకోవాలని అందులో పిఎస్టియు ముందుండి పోరాటాలకు సిద్ధమని అన్నారు కార్యక్రమంలో మైనారిటీ కన్వీనర్ లియాకత్ ఆర్థిక కార్యదర్శి,జి.హరినారాయణ,దిలీప్ కుమార్ లెక్కల శ్రీనివాస్ రెడ్డి పిఎస్టియు బాధ్యులు బాలిరెడ్డి, చెన్నయ్య సుధాకర్ రెడ్డి రామలక్ష్మి రెడ్డి రామ్మోహన్ దిలీప్ కుమార్ రెడ్డి నారాయణరెడ్డి జిల్లా బాధ్యులు మండల బాధ్యులు పాల్గొన్నారు.

# విపత్తు వేళల్లో ఐవీఎం సేవలు ప్రశంసనీయం

- నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్
- ఐవీఎంలో ఘనంగా సెమీ క్రిస్మస్
- విద్యార్థులకు బహుమతులు
- ఆకట్టుకున్న క్రీస్తు జననం నాటిక

**చల్లపల్లి: డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**

ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయాల్లో బాధితులకు అండగా నిలుస్తున్న సంస్థ ఐవీఎం అని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. ఆదివారం చల్లపల్లి మండలం పురిటిగడ్డలో ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ కార్యాలయంలో ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాల బాలికలు క్రీస్తు జననం నాటిక ప్రదర్శించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సమాజంలో పేదల అవసరాలు గుర్తించి విస్తృత సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థ ఐవీఎం అన్నారు. ముఖ్యంగా కృష్ణానదికి భారీ వరదలు వచ్చిన సమయాల్లో వేలాది కుటుంబాలకు నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు అందించి ఆదుకున్నారని తెలిపారు. కరోనా మహమ్మారి ప్రబలిన సమయంలోను సురేష్ సేవలు అభినందనీయం అన్నారు. ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు తమ సంస్థ ద్వారా చదువుకునే పేద విద్యార్థులను తమ కన్న బిడ్డల్లా చూసుకుంటూ వారి విద్యాభ్యాసానికి ఇతోధికంగా సహకారం అందిస్తూ ఇప్పటివరకు వేలాది పేద విద్యార్థుల జీవితాల్లో



వెలుగులు నింపారన్నారు. గ్రామీణ అభివృద్ధికి కీలకంగా మహిళా ఆర్థిక స్వావలంబన నిలుస్తుందని గ్రహించి, నిరుపేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందించడంతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు కూడా సమకూరుస్తూ వందలాది పేద మహిళల జీవితాల్లో మార్పు తెస్తున్నారన్నారు. ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు అనుసరించి ప్రతి ఒక్కరూ దైవం పట్ల, తమ పొరుగు వారి పట్ల సంపూర్ణ హృదయంతో ప్రేమ కలిగి ఉండాలని కోరారు.సెమీ క్రిస్మస్ సందర్భంగా మండలి వెంకట్రామ్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఐవీఎం ప్రెసిడెంట్ డాక్టర్ వేములపల్లి సురేష్ – రోజా దంపతులు అతిథుల చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులు అందచేశారు. క్రిస్మస్ కాండిల్ సర్వీస్ నిర్వహించారు. నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరించారు.కార్యక్రమంలో చల్లపల్లి ఉప





సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సీఐ కే.ఈశ్వరరావు, నాయకులు హనుమానుల బెనర్జీ, మత్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టిసారించాలని, పాడి ఆవులతో పాలు అమ్మకాలు జరపడంతో పాటు గోమయం, గోమూత్రంతో కూడా వివిధ రకాల పూజా సామాగ్రిని తయారుచేసి అధిక ఆదాయం పొందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎస్ హెచ్ జి మహిళలకు పిలుపు







**మచిలీపట్నం డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**

ఆదివారం జిల్లా కలెక్టర్ కుటుంబ సమేతంగా గూడూరు మండలంలోని పినగూడూరు లంకలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతు మేకపోతుల విజయ రామ్ గురూజీ నేతృత్వంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి అక్కడ సౌభాగ్యం ఆహార నమూనాను పరిశీలించారు.అక్కడ సోలార్ డ్రైయర్లపై ఆరబెట్టిన మునగాకు, గోమయంతో చేసిన దూప్స్టిక్స్, పిడకలు వగైరా పూజా సామాగ్రినీ కూడా కలెక్టర్ పరిశీలించి విజయరామ్ ను అభినందించారు.ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రం నిర్వాహకులు జిల్లా కలెక్టర్కు వివరిస్తూ ఒక ఆవుతో రోజుకు పాలతోనే కాకుండా గోమయంతో 300 రూపాయలు అదనంగా పొందవచ్చన్నారు. ఇటీవల కాలంలో చాలా మంది వారి తల్లిదండ్రులు చనిపోతే టైర్లతో దహన సంస్కారాలు నిర్వహించడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.

**గోమూత్రంతో కూడా షాంపూలు తయారు చేశామని దాంతో చుండ్రు గాని, జుట్టు రాలడం గాని అరికట్ట వచ్చనీ కలెక్టర్కు వివరించారు.**

దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇటువంటి గోమయంతో తయారుచేసిన వస్తువులను జిల్లాలోని అన్ని దేవాలయాల్లో విక్రయించేందుకు దేవాలయాల పరిధిలో ఉన్న మహిళ రైతులకు క్లస్టర్ ఎకానమీ పాలసీ కింద గో మయంతో తయారుచేసే వస్తువులపై శిక్షణ ఇచ్చి వారి ద్వారానే స్థానికంగా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేయించి అమ్మకాలు జరిపే విధంగా ప్రోత్సహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ డిఆర్డిఏ పిడి హరిహరనాదుకు సూచించారు. అంతేకాకుండా స్వయం సహాయ సంఘాల మహిళలకు శిక్షణ ఇప్పించి కూడా ఇటువంటి గోమయం, గోమూత్రం తో తయారు చేసే పూజా సామాగ్రిని స్మశాన వాటికల వద్ద కూడా అమ్మేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాపార పోర్టల్స్ అయిన ఓఎన్డిసి, ఆన్లైన్ చేయిస్తే కూడా మంచి మార్కెట్ వస్తుందన్నారు.

తదుపరి నువ్వుల నూనెను గానుగ ద్వారా ఆడిస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు

తదనంతరం శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాల రైతులకు సుభాష్ పాలేకర్ కృషితో చేపట్టిన రైతు శిక్షణా తరగతులలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు విజయరామ్ జిల్లా కలెక్టర్ను రైతులకు పరిచయం చేస్తూ జిల్లా కలెక్టర్ ప్రకృతి ప్రేమికులని, ప్రకృతి అన్నా, మన సంస్కృతి అన్నా కలెక్టర్కు చాలా ఇష్టమని తెలియజేశారు.

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల విజయవాడకు బుడమేరు వరదలు వచ్చినప్పుడు గాని, మోంత తుఫాను వచ్చినప్పుడు గానీ వర్షపునీటిలో మునిగిన రసాయన ఎరువులు వాడిన వరి పొలం, పక్కనే ప్రకృతి వ్యవసాయంతో పండించిన వరి పొలంలో రెండు పైర్లు నేల వాలినప్పటికీ, వారం రోజులు తర్వాత పరిశీలిస్తే ప్రకృతి సేద్యంతో పండించిన వరి మరల నిలుచుని దిగుబడి బాగా వచ్చిందని, అదే రసాయనిక ఎరువులతో పండించి నేలకు వాలిన వరి అలాగే ఉండిపోయి కుళ్ళిపోయి పంట నష్టం జరిగిందన్నారు.

భూమికి రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడడం శ్రేయస్కరం కాదని, మానవుల ఆరోగ్యానికి హానికరమని కలెక్టర్ హితవు పలికారు.

ప్రస్తుతం ప్రజలు ఒక పూట మాత్రమే అన్నంతో భోజనం చేస్తున్నారని, రానున్న రోజుల్లో ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఉత్పత్తులకే మంచి డిమాండ్ ఉంటుందని ఆలోగా ఇప్పటినుండే రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టి సారించి అధిక ఆదాయాన్ని పొందాలన్నారు.

తదనంతరం జిల్లా కలెక్టర్ వ్యవసాయ క్షేత్రంలో రైన్ గన్ ఉపయోగించి పసుపు చామ, వట్టివేరు, బచ్చలి, అల్లం, అరటి, గోంగూర, కొత్తిమీర, పాలకూర తదితర 24 రకాల పంటలను ఒక ఎకరంలో ఒకే చోట అంతర పంటలుగా బెడ్ విధానంలో నీరు నిలవకుండా బెడ్ విధానంలో పండిస్తున్న తోటలను నిర్వాహకులు జిల్లా కలెక్టర్కు ఎలా సాగు చేస్తున్నారో వివరిస్తూ చూపించారు.

జిల్లా కలెక్టర్ ఎంతో నిశితంగా విపులంగా అందరికీ అర్థమయ్యే రీతిలో హరిత విప్లవం ఎలా వచ్చింది, నేడు సమాజంలో నెలకొన్న ఆరోగ్య పరిస్థితులను వివరించడంతో





రైతులందరూ కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపారు. ఇంత చక్కగా వివరిస్తారని తాము అనుకోలేదని ఒక ఐఏఎస్ అధికారి, ఒక కలెక్టర్ ఇంత చిన్న వయసులోనే ఈ విధంగా లోతుగా అధ్యయనం చేసి వివరించడం గొప్ప విషయం అని రైతులు అందరూ కలెక్టర్ ను కొనియాడారు. తదుపరి నిర్వాహకులు రైతులతోపాటు జిల్లా కలెక్టర్ అధికారులకు ప్రకృతి వ్యవసాయంతో పండించిన ఆహారాన్ని అందించారు. మూడు జిల్లాల రైతులు జిల్లా కలెక్టర్ తో ఈ సందర్భంగా గ్రూప్ ఫోటో దిగేందుకు ఎంతో ఉత్సాహం చూపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జిల్లా ఉద్యాన అధికారి జే.జ్యోతి, వ్యవసాయ శాఖ ఏడి మణిధర్, గూడూరు తహసిల్దారు రాజ్యలక్ష్మి తదితర అధికారులు, రైతులు పాల్గొన

# సిపిఐ ఆవిర్భావ శత వార్షికోత్సవాలను విజయవంతం చేయండి

**– సమావేశంలో మాట్లాడుతున్న మారుతి వరప్రసాదరావు.**
**గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో సిపిఐ అరుణ పతాకాలను ఆవిష్కరించాలి**
**– వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలి మారుతి వరప్రసాదరావు, సిపిఐ పల్నాడు జిల్లా సెక్రెటరీ.**



**మాచర్ల ఇంచార్జ్: 21 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**
కొన్ని దశాబ్దాలుగా పల్నాడు ప్రాంత వాసులకు కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్టు పనులు ప్రారంభించి నిర్మాణం చేపట్టాలని సిపిఐ పల్నాడు జిల్లా సెక్రెటరీ మారుతి వరప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కొమెరా వీరాస్వామి భవన్ లో జరిగిన ఏరియా కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మారుతి వరప్రసాదరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంత వాసులకు వరికపూడిశెల ప్రాజెక్టు కలగా మిగిలిందన్నారు. ఇప్పటికైనా నిర్మాణం చేపట్టేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధాని మోడీ పాలనలో బడుగు బలహీన వర్గాలకు సంక్షేమం కరువైందన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాసేలా, కార్మికుల పొట్టగొట్టి శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాడన్నారు. మోడీ అరాచక పాలనకు చమర గీతం పలకాలంటే కార్మికులంతా ఏకం కావాలన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి నేటికి 100 సంవత్సరాలు పూర్తయ్యాయన్నారు. సంపూర్ణ స్వాతంత్రం కోసం పాటుపడిన పార్టీ ఏదైనా ఉందంటే అది సిపిఐ నే అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతాలతో నాడు తెల్లదొరలతో రెండు దశాబ్దాలపాటు భీకర పోరాటం కమ్యూనిస్టులు చేసినట్లు తెలిపారు. 100 సంవత్సరాల చరిత్రలో లక్షలాది మంది కమ్యూనిస్టులు ప్రాణత్యాగం చేసినట్లు తెలిపారు. 20 లక్షల ఎకరాల భూములు పేద మతి తరగతి కుటుంబాలకు ఇప్పించిన ఘనత సిపిఐ దేనన్నారు. నాడు రతన్దారులు దళితులను, గ్రామాల్లోకి రానివ్వలేదని, సమ సమాజ నిర్మాణం కోసం పోరాడిన ఘనత కమ్యూనిస్టులకే దక్కుతుందన్నారు. నాడు రజాకారులపై తిరుగుబాటు చేసి సిపిఐ ఎనలేని పోరాటం చేసినట్లు తెలిపారు. పెత్తందారులు, జమీందారులు, భూస్వాములను ఎదిరించి పోరాడి పేద మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలిచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో 7 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రభుత్వమే తలపెడితే, నేడు సీఎం చంద్రబాబు పిపిపి విధానమంటూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారన్నారు. కాలేజీలను ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, నిధి సేకరణ, అభ్యత్వాల నమోదు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం ఒంటి అంశాలపై చర్చించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన వేముల గరిటారావు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సమావేశంలో ఏరియా సెక్రటరీ మేకపోతుల శ్రీనివాసరెడ్డి, మాచర్ల, దుర్గి, రెంటచింతల, కారంపూడి మండల సెక్రటరీలు మిద్దెపోగు బాబురావు, కాళా శివయ్య, కేతావత్ రంగనాయకులు, షేక్ సైదా, తోపాటు మేకపోతుల చిన్న కోటిరెడ్డి, పూర్ణ చంద్రరావు, సిహెచ్ అమరేశ్వరరావు, కె వీరాచారి, కె బ్రహ్మాచారి, శ్రీనివాసరావు, వెనిగండ్ల చిన్న రామయోగి, చేవూరు శ్రీనివాసరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్న కూటమి ప్రభుత్వం

## - ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.వి. కృష్ణారెడ్డి

**బద్వేలు డిసెంబర్,21(లక్ష్యం న్యూస్):**
ఉద్యోగులు,ఉపాధ్యాయుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ప్రస్తుతం అదే ఉద్యోగ వర్గాన్ని పూర్తిగా విస్మరిస్తోందని ఎస్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పీ.వి. కృష్ణారెడ్డి తీవ్రంగా విమర్శించారు.ఎస్‌టీయూ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలు ఇచ్చిన కూటమి పెద్దలు, అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదిన్నర గడిచినా ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ఆరోపించారు.ఉద్యోగులకు తక్షణమే పీఆర్‌సీ ప్రకటిస్తామని, ఆరు నెలల్లో అన్ని బకాయిలు చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇప్పటికీ 12వ పీఆర్‌సీపై స్పందన లేకుండా నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. 2023 జూలై నుంచి అమలుకావాల్సిన పీఆర్‌సీకి రెండున్నరేళ్లు దాటినా ఎలాంటి చర్యలు లేవన్నారు. గత ప్రభుత్వం నియమించిన పీఆర్‌సీ చైర్మన్ రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ నియామకంపై ప్రభుత్వం ఆలోచన చేయకపోవడం బాధాకరమన్నారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా ఇవ్వాల్సిన డీఏలను సకాలంలో చెల్లించడం లేదని, నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉండగా ఒక్క డీఏతో సరిపెట్టడం అన్యాయమన్నారు.గత ప్రభుత్వం ఏర్పడిన రెండు నెలల్లోనే 27 శాతం ఐఆర్ ప్రకటించి అమలు చేయగా ప్రస్తుత ప్రభుత్వం ఐ ఆర్ లాంటి ప్రయోజనాలను సమకూర్చకుండా ఉద్యోగుల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపుతోందన్నారు. ఇప్పటి వరకు కేవలం రూ.8,500 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించగా, ఇంకా రూ.25 వేల కోట్లకు పైగా బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగులు తమ హక్కులు అడిగితే "ఖజానా ఖాళీ" అని చెప్పడం పరిపాటిగా మారిందని విమర్శించారు.ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలిచి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న ఉద్యోగుల పట్ల వివక్ష చూపడం తగదన్నారు. మూడేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లించకపోవడం దారుణమన్నారు.తక్షణమే 12వ పీఆర్‌సీ ప్రకటించి అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్యారంగ పరిరక్షణ పేరుతో కూటమి ప్రభుత్వం చేస్తున్న సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలల బలహీన వర్గాల విద్యార్థులకు నష్టం కలిగిస్తున్నాయని ఆరోపించారు. సాల్ట్ పథకం ద్వారా విద్యారంగ బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పుకునే ప్రయత్నం చేస్తోందన్నారు.సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాలన్న సుప్రీంకోర్టు తీర్పుపై రివ్యూ పిటిషన్ వేస్తామని చెప్పి ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం మోసపూరితమన్నారు. ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని




పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.జూన్‌లో జరిగిన బదిలీల్లో రిలీవర్‌లు లేకపోవడంతో అనేక మంది ఉపాధ్యాయులు పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారని, అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలు పూర్తి స్థాయిలో జరగకపోవడం వల్ల సమస్యలు పెరుగుతున్నాయన్నారు. తక్షణమే వారిని రిలీవ్ చేసి బదిలీ పొందిన స్థానాలకు పంపాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు సిద్ధం కావాల్సి వస్తుందని కూటమి ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టియు సీనియర్ నాయకులు ఓ ఎస్ సుభాష్ చంద్రారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు చింతంరెడ్డి రామచంద్రారెడ్డి,రీజనల్ కన్వీనర్ మేకా సుబ్బరాయుడు ఎస్టి నాయకులుసుబ్బరామయ్య నాగ సుధాకర్ రావు వెంకటసుబ్బయ్య, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేసిన కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ.



**మచిలీపట్నం డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ కానూరు గ్రామంలని సబ్ సెంటర్ నందు వైద్య ఆరోగ్య మరియు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు పోలియో కేంద్రంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం చిన్నారుల ఆరోగ్యంతోనే సాధ్యమని పేర్కొన్నారు. భారతదేశం ఇప్పటికే పోలియో రహిత దేశంగా గుర్తింపు పొందినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇంకా వైరస్ ప్రభావం ఉన్నందున మనం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలియో వైరస్ సోకితే చిన్నారులు జీవితాంతం పక్షవాతం లేదా అంగవైకల్యంతో బాధపడే ప్రమాదం ఉందని, దానిని నివారించడానికి 'రెండు చుక్కల పోలియో మందు' ఏకైక మార్గమని వివరించారు. ఐదేళ్లలోపు వయసున్న ప్రతి బిడ్డకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని, గతంలో వేయించినా సరే ఈ విడతలో మళ్లీ వేయించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఏ ఒక్క బిడ్డ కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదు,అని గోపు సత్యనారాయణ గారు కోరారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, గోపు



వెంకటరమణ రమణ, మోపిదేవి కృష్ణ, బొమ్మిడి చిన్న ఏడుకొండలు, బోలిశెట్టి నాని, గోకపై విజయ్ కుమార్, ఏఎన్ఎం, స్థానిక వైద్య అధికారులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు,టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 24 న పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులు శంకుస్థాపనలు

## -రూ.26 కోట్లతో ప్రగతి శ్రీకారం..!

మాచర్ల ఇంచార్జ్ : 21 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)
ఈ నెల 24న మాచర్ల నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో పెద్దఎత్తున పలు అభివృద్ధి కార్యక్రమాలు పట్టలెక్కనున్నాయని శాసన సభ్యులు వారి కార్యాలయం ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపు రూ. 26.48 కోట్ల నిధులతో నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న పలు పనులకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని పేర్కొన్నారు.

**అభివృద్ధి పనులకు సంబంధించిన శంకుస్థాపనలు..**



రెంటచింతల మండల కేంద్రంలో ఈ నెల 24న రూ. 4 .23 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ పాఠశాల నిర్మాణ పనులకు, మాచర్ల పట్టణ పరిధిలో %జూæ% కాలనీ నందు రూ. 1.80 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న గిరిజన సంక్షేమ బాలిక వసతి గృహ నిర్మాణ పనులకు, మాచర్ల మున్సిపల్ పరిధిలో రూ. 7.45 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న వివిధ అభివృద్ధి పనులకు, టిడ్కో ఇళ్ల వద్ద రూ. 2.80 కోట్లతో నూతన నిర్మిస్తున్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు, కొత్తపల్లి జంక్షన్ వద్ద రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న కొత్తపల్లి %-% విజయపూరిసౌత్ పోవు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, అలానే మాచర్ల మండలం పరిధిలో 7వ మైల్ వద్దనున్న గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహంలో రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న మరుగు దొడ్ల నిర్మాణ పనులకు ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి భూమిపూజ నిర్వహించి, శంకుస్థాపనలు చేస్తారని తెలిపింది. అలానే విజయపూరిసౌత్ నందు రూ. 5 కోట్లతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బీటీ రోడ్లను వారు ప్రారంభిస్తారని ప్రకటనలో వెల్లడించింది.

# చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి



## - మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు

**విజయపురిసౌత్ : 21 డిసెంబర్ ( లక్ష్యం న్యూస్)**
ఐదేళ్లలోపు చిన్నారులందరికీతప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని స్థానిక మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం విజయపురిసౌత్ లోని సాగర్ క్యాంపులో ఏర్పాటు చేసిన పల్స్ పోలియోకార్యక్రమంలో ఆయన పాల్గొని పలువురు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలియో చుక్కలు వేయించిచిన్నారులను భవిష్యత్తులో పోలియో వ్యాధి బారినపడకుండా కాపాడుకుందామని పిలుపునిచ్చారు.తల్లిదండ్రులు బాధ్యతగా ప్రతి చిన్నారికి పోలియోచుక్కలు వేయించాలన్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టంలో చేస్తున్న మార్పులకు వ్యతిరేకంగా బిల్లు కాపీలు దగ్ధం .



**మొవ్వ, డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి, గాంధీగారి పేరుతో ఉన్న జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పథకంగా మార్పును వ్యతిరేకిస్తూ , జీ రామ్ జీ పేరును తొలగించి 2005 చట్టాన్ని యధాతధంగా అమలు చేయాలని కోరుతూ , అలాగే ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ఇస్తున్న 90 శాతం నిధులను కొనసాగించాలని, రాష్ట్రాలపై 40 శాతం భారాలు తీసివేయాలని, కనీస కూలి కేంద్రం చేసిన 240 రూపాయలు రద్దు చేయాలని, రోజుకు 600 రూపాయలకు కూలి పెంచాలని ,బిల్లుకు మన రాష్ట్రానికి చెందిన 25 మంది ఎంపీలు మద్దతు తెలిపిన దుర్మార్గ విధానాలకు నిరసనగా మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన బిల్లు (197) కాపీలను దగ్ధం చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, ఉపాధి హామీ కార్మికులు దాసి నాగలక్ష్మి, శిఖా రజిని ,చేబ్రోలు అనూష, దోమతోటి మేరీ, చేబ్రోలు రాణి, గుజ్జుల వెంకటలక్ష్మి ,చేబ్రోలు సుబ్బమ్మ, తెనాలి నాంచారమ్మ, శిఖా సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్మోహన్ రెడ్డి జన్మదిన కార్యక్రమం






తెనాలి డిసెంబరు 22 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత, వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ జన్మదిన వేడుకలను పట్టణం రూరల్ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు . 14వ వార్డు చిన్నారావు తోటలో బోరుగడ్డ సురేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, వైసిపి తెనాలి ఇన్చార్జి అన్నాబత్తుని శివకుమార్ , మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక కేకును కట్ చేసి, నిరుపేదలకు వస్త్ర దానం చేశారు. తొలుత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మండల పరిధిలోని కఠెవరం గ్రామంలో, గంపల శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిరుపేదలకు, దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు.

# విద్యార్థులకు ఆరోగ్య అవగాహన



**తెనాలి డిసెంబరు 21( లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**
విద్యార్థులు చదువుతోపాటు, తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, అప్పుడే మానసిక స్థితి మెరుగుపడి భావోద్వేగ స్థిరత్వం ఏర్పడుతుందని, కెరీర్ గైడెన్స్ ఆరోగ్య కౌన్సిలర్ గంటా ఇందిరా ప్రియదర్శిని అన్నారు. ఆదివారం అమృతలూరు బీసీ వెల్ఫేర్ బాలుర వసతి గృహంలో ఆమె విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చదువుపై శ్రద్ధ కలగాలి అంటే, మానసిక ఉల్లాసం కలగాలని, విద్యార్థులు ఒకరు అంటే మరొకరు అభిమానంతో ఉండాలని, మంచి మంచి విషయాలు, చర్చించుకుని, మేధో శక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వార్డెన్ జాలాదు డేవిడ్ రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# భిక్షంరాజుకు ఎమ్మెల్యే పరామర్శ



ఘంటసాల మండలం శ్రీకాకుళంలో మాజీ వైస్ ఎంపీపీ నడికట్ల భిక్షంరాజును అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. ఇటీవల భిక్షంరాజు కోడలు, శ్రీనివాసరావు భార్య అన్నపూర్ణ మృతి చెందగా, ఆమె మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, ఎంపీటీసీ, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్న), మాజీ సర్పంచ్ పైడిపాముల నెహ్రూ, కూటమి నాయకులు సుగ్గన పవన్ కుమార్, కొండవీటి శ్రీనివాస్ ఉన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు




తెనాలి, డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్ డెల్టా బ్యూరో ) 5 సంవత్సరాల పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. ఆదివారం దేశవ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా పురపాలక సంఘం పరిధిలో గల ఆలపాటి వెంకటరామయ్య మునిసిపల్ స్కూల్, ఎన్ ఎస్ ఎస్ ఎం. స్కూళ్లలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు, మెడికల్ హెల్త్ ఆఫీసర్ మువ్వా ఏసుబాబు, పట్టణ ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, ఆ ప్రాంత కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ఇస్త్రీ వృత్తిదారులకు రోటరీ సాయం

## - 20 మందికి ఉచిత ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల పంపిణీ





**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**

రోటరీ డిస్ట్రిక్ట్%–%3150 గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ అధికారిక పర్యటనలో భాగంగా, మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేద ఇస్త్రీ వృత్తిదారులకు ఉచితంగా ఎల్‌పీజీ ఆధారిత ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఆదివారం గణపతి నగర్‌లోని వీజే జూనియర్ కాలేజీ ఆవరణలో గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్.వి. రామ్ ప్రసాద్ మాట్లాడుతూ, ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వినియోగంతో ఇస్త్రీ వృత్తి చేసుకునే వారికి నెలకు సుమారు రూ.2,000 వరకు ఇంధన వ్యయం ఆదా అవుతుందని తెలిపారు. బొగ్గు వినియోగం తగ్గడంతో బట్టలపై మసి అంటకుండా నాణ్యమైన సేవలు అందించగలుగుతారని, తద్వారా వారి వృత్తి నాణ్యత పెరిగి ఆదాయం మెరుగయ్యే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెల వాడకం వల్ల పర్యావరణ కాలుష్యం నియంత్రణకు కూడా దోహదం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ జిల్లా గవర్నర్ అన్నే రత్న ప్రభాకర్, అసిస్టెంట్ గవర్నర్ పూర్ణచందు పాల్గొన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రేగడ రాజశేఖర్ మాట్లాడుతూ, 20 మంది పేద ఇస్త్రీ వృత్తిదారుల కుటుంబాలకు సుమారు రూ.2 లక్షల వ్యయంతో పర్యావరణ హితమైన ఎల్‌పీజీ ఇస్త్రీ పెట్టెలను అందజేశామని తెలిపారు. వీటిలో వేడి నియంత్రణ సౌకర్యం ఉండటంతో ఇంధన ఆదా జరుగుతుందని, బొగ్గు వాడకం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు నివారించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పరేపల్లి నిరంజన్ గుప్తా, సేవా ప్రాజెక్ట్ డైరెక్టర్ చనుమోలు గోపాల్, ఛార్టర్డ్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి, గాజుల శ్రీనివాస్, అందే మురళి, కాపురోతు సుందరయ్యతో పాటు ఇతర రోటరీ ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్స్ పోలియో కేంద్రం ప్రారంభించిన యాగంటి



నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల టౌన్ నందు ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు ప్రతి ఒక్క చిన్నారి పోలియో చుక్కలు వేయించుకోవాలని, రెండు పోలియో చుక్కలు అంగ వైకల్యాన్ని నివారిస్తుందని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియోనుండి రక్షిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు బండ్ల బ్రహ్మంగారు, చందు గౌడ్ గారు, మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీను గారు , ఆరోగ్య సిబ్బంది రాయపాటి రాజకుమారి గారు, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ రావు గారు కుమారి గారు తదితరులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజం కోసం కృషి... నందం

**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**



మంగళగిరి గణపతి నగర్ లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో ఆదివారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర పద్మశాలియ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య హాజరై పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పోలియో రహిత రాష్ట్రం గా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల వరకు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి, వారి నిండు జీవితాన్ని, భవిష్యత్తుని కాపాడాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజం కోసం సహకారం అందించాలన్నారు. పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయించుకొనని పిల్లలకు, 22 23 తేదీలలో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని, వారికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, ఎంపీహెచ్ఎస్ సాగర్, టీడీపీ నాయకులు గుత్తికొండ ధనుంజయరావు, గోవాడ దుర్గారావు, కోసూరి రాజశేఖర్, హెల్త్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్థానిక వీవర్స్ కాలనీ ఎంటిఎంసీ హైస్కూల్లో ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష పిల్లలకు పోలియో చుక్కలు వేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

# మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ కు ముగ్గురు ఎస్ఐలు

**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**



మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ముగ్గురు ఎస్‌ఐలు ఆదివారం వచ్చి చేరారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఉత్తర్వుల మేరకు మంగళగిరి రూరల్ పోలీస్‌స్టేషన్ లో వీరు విధులు నిర్వర్తించనున్నారు. తెనాలి త్రీ టౌన్ లో ఎస్సైగా శిక్షణ పూర్తి చేసుకున్న రవితేజ, కొల్లిపరలో శిక్షణ పూర్తి చేసుకున్న సురేష్ , దుగ్గిరాలలో శిక్షణ పూర్తి చేసుకున్న హరికృష్ణ లు మంగళగిరి రూరల్ ఎస్సైలుగా బాధ్యతలు స్వీకరించారు. ఇక నుంచి వీరు సీఐ బ్రహ్మం పర్యవేక్షణలో విధులు నిర్వర్తించనున్నారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్సైలు రూరల్ ఎస్‌ఐ చిరుమామిళ్ల వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# చిన్నారుల నూతన వస్త్ర బహూకరణ కార్యక్రమం లో పాల్గొన్న:-జనసేన నేత మండలనేని చరణ్ తేజ



చిలకలూరిపేట, డిసెంబర్ - 21 (లక్ష్యం న్యూస్) :- పట్టణంలోని కూరపాటి వారి నివాసంలో నిర్వహించిన చిన్నారుల నూతన వస్త్రబహూకరణ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ యువ నాయకులు మండలనేని చరణ్ తేజ హాజరయ్యారు. చిన్నారులు చైత్ర శ్రీ, మణికంఠ రాజులకు నూతన వస్త్రాలను అందజేసి, వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చరణ్ తేజ మాట్లాడుతూ పిల్లలు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సరదాగా గడిపిన ఆయన, వారి ఆత్మీయతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోజనసైనికులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడపలో స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డేరుల ఆశాజ్యోతి వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరణ

**- వైఎస్సార్ సర్కిల్‌కు అధికారికంగా వడ్డెర ఓబన్న సర్కిల్ గా నామకరణం**

**- బీసీ వర్గాలకు అండగా నిలుస్తామన్న శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

**కడప డిసెంబర్,21 కడప (లక్ష్యం న్యూస్):**



నగరం లోని 3వ డివిజన్ లో ఘనంగా జరిగిన కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆదివారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి మరియు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్ప గారి మాధవి ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సర్కిల్‌ను అధికారికంగా వడ్డెర ఓబన్న సర్కిల్ గా నామకరణం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి వడ్డెర ఓబన్న త్యాగాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. బీసీ వర్గాల సంక్షేమం హక్కుల పరిరక్షణకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేస్తూ అన్ని వేళల బీసీలకు తోడుగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మన్సూర్ అలీ ఖాన్, కార్పొరేటర్లు సుదర్శన్ రెడ్డి 3వ డివిజన్ సుబ్బారెడ్డి 2వడివిజన్ బాలకృష్ణారెడ్డి 8వ డివిజన్ టీడీపీ మహిళా అధ్యక్షురాలు పార్వతి, సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బరాయుడు యాదవ్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ లోమడ మోహన్ రెడ్డి, గిడ్డంగుల శాఖ డైరెక్టర్ మురికినాటి శ్రీధర్ బీసీ సంక్షేమ జిల్లా అధ్యక్షుడు దేరంగుల శ్రీనివాసులు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ గండికోటవెంకటసుబ్బయ్య జానకిరామ్ శీను రమణయ్య మల్లి లింగమూర్తి సుబ్రమణ్యం, వీరయ్య, వెంకటసుబ్బయ్య, వెంకటేష్ పవన్ కుమార్, సురేష్ బాబు వెంకటరమణ భైరవుడు వెంకటేశు బాలకృష్ణ రాజకుల్లాయప్ప నాగ సుబ్బన్న లక్ష్మీకాంతయ్య కృష్ణయ్య మునుస్వామి సుబ్బరాయుడు, భరణి, వేణుగోపాల్ వల్లెపుశశి వల్లెపు లక్ష్మి, విష్ణువర్ధన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# సంతోషంగా "డాన్ బోస్కో గోల్డెన్ జూబ్లీ" విజయోత్సవ సభ

## ప్రధానోపాధ్యాయిని వై.ఫాతిమారాణికి గౌరవ ఆత్మీయ సన్మానం

మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్):మంగళగిరి మండలం ఎర్రబాలెంలో గల డాన్ బోస్కో తెలుగు మీడియం పాఠశాల గోల్డెన్ జూబ్లీ విజయోత్సవ సభ ఆదివారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సభకు డాన్ బోస్కో పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, జూబ్లీ వేడుకలకు ఏర్పాటు చేసిన పలు కమిటీల సభ్యులు పాల్గొన్నారు. పది రోజుల క్రితం రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్న డాన్ బోస్కో తెలుగు మీడియం గోల్డెన్ జూబ్లీ ఉత్సవ కార్యక్రమంపై పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.ఫాతిమారాణి, పూర్వ విద్యార్థులు సంఘం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల జూబ్లీ వేడుకలకు విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థుల కమిటీ మరియు కార్యక్రమ నిర్వహణకు వేసిన ప్రత్యేక కమిటీ సభ్యులతో పాటు మరికొందరు అధ్యాపకుల తో ఏర్పాటు చేసిన ఈ విజయోత్సవ సభకు రెక్టార్ ఫాధర్ చినబాబు అధ్యక్షతన జరిగింది. డాన్ బోస్కో పూర్వ విద్యార్థులు సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, సంఘంలో పూర్వ విద్యార్థుల సభ్యత్వాల విషయం మరియు డాన్ బోస్కో సేవలను పూర్వ విద్యార్థులు సంఘం ద్వారా మరింతగా విస్తరించేలా కార్యక్రమాలు జరిపించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలనే విషయాలను ఈ విజయోత్సవ సభలో పలువురు తమ అభిప్రాయాలను తెలిపారు. డాన్ బోస్కో తెలుగు మీడియం పాఠశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయడంలో ప్రత్యేక దృష్టిపెట్టి ప్రతి విద్యార్థి ఇంటింటికి వెళ్ళి విద్యార్థులను కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించిన ఫాతిమారాణి టీచర్ల బృందాన్ని పలువురు విద్యార్థులు అభినందించగా, డాన్ బోస్కో పూర్వ విద్యార్థులు సంఘం కమిటీ మాజీ అధ్యక్షులు డాక్టర్ బిరుదు రవిబాబు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని వై.ఫాతిమారాణికి గౌరవ, ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరికి ఫాతిమారాణి ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో ఫాదర్స్ కె.యస్, జోసెఫ్, పి.కె జోష్,



బల్తాజార్, డాన్ బోస్కో పాఠశాల అధ్యాపక బృందం, డాన్ బోస్కో పూర్వ విద్యార్థులు సంఘం సభ్యులు, కోన శ్రీను, జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, షేక్ ఖుద్దుస్, పాస్టర్ బి.సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన మార్గంలో చంద్రబాబు ప్రజల సుఖసంతోషాలు, పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారు : ప్రత్తిపాటి

**- జగన్ లాగా అప్పులు గొప్పలతో ప్రజలకు తిప్పలు తేకుండా సమర్థత, అనుభవం, కష్టంతో ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు.**

**- అంబేద్కర్ విదేశీ విద్యతో క్రైస్తవ యువత ఉన్నతవిద్యకు చేయూత నందించిన నాయకుడు చంద్రబాబు.**

**- 15 ఏళ్లు కూటమిప్రభుత్వమే అధికారంలో ఉండాలని ప్రభువుని ప్రార్థించండి.. పేదరిక నిర్మూలనకు కృషిచేస్తున్న కూటమిప్రభుత్వాన్ని ఆదరించండి.**

**- స్వార్థం వీడి, సమాజ హితం కోసం పాటుపడటమే ఆ ప్రభువుకు అందించే నిజమైన కానుక.**

**- నియోజకవర్గ టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట డిసెంబర్ - 21 (లక్ష్యం న్యూస్):- ద్వేషించేవారిని కూడా ప్రేమించాలని చెప్పిన మహోన్నతుడైన ఏసు జన్మదినాన్ని క్రిస్మస్ పర్వదినంగా జరుపుకుంటున్నామని, ఆ ప్రభువు ఆశీస్సులతో అందరూ ఆనందంగా ఉండాలనే గొప్ప సందేశం ఈ పండుగ తెలియచేస్తోందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కోలాహలంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్తిపాటి కేక్ కట్ చేసి, చిన్నారులకు తినిపించి వేడుకల్ని ప్రారంభించి, పార్టీ శ్రేణులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ విభాగాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జగన్ లాగా చంద్రబాబు అప్పులు చేసి ప్రజలకు తిప్పలు తీసుకురావడం లేదు. సమర్థత, అనుభవం, కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ప్రజలందరి సంతోషం, సుఖశాంతులే లక్ష్యంగా, పేదరికం లేని సమాజమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ముఖ్యంగా దళితవాడల అభివృద్ధికి ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించిన నాయకుడు ఆయనొక్కడేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మైనారిటీ క్రైస్తవ యువత ఉన్నతవిద్య కోసం గతంలో చంద్రబాబు అమలుచేసిన అంబేద్కర్ విదేశీ విద్యపథకాన్ని జగన్ నీరుగార్చాడన్నారు. పేదలకు కష్టమొస్తే వెంటనే స్పందించే మంత్రి లోకేశ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనలు. పనితీరును ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు పేదలు సంతోషంగా ఉండాలంటే అది టీడీపీ, కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని, చంద్రబాబు వంటి నాయకుడు ఉంటేనే రాష్ట్రసంపద పెరిగి, పేద, మధ్య తరగతి వర్గాలకు చేరుతుందన్నారు. జగన్ లాగా అప్పులు చేసి గొప్పలకు పోయి, ప్రజలకు తిప్పలు తేకుండా కష్టం, సమర్థత, అనుభవంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న చంద్రబాబు పాలనే ప్రజలకు మేలు చేస్తుందన్నారు.

ఒక్కరోజు కష్టపడ్డ మీ భవిష్యత్ కోసం టీడీపీ నాయకత్వం ఐదేళ్లు కష్టపడుతోంది.

కష్టాలు తొలగిపోయి, బీదలకు మంచి భవిష్యత్ చేకూరాలని, అందుకోసం 15 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండాలని, ప్రభువుని వేడుకోవాలన్నారు. మీరు ఒక్కరోజు కష్టపడి ఓటేస్తే, ఐదేళ్లపాటు మీకోసం కష్టపడే నాయకత్వం దొరకడం మీ అందరి అదృష్టమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా చంద్రబాబు ప్రభుత్వమే సూపర్-6 సహా , పలు పథకాలు అందిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ స్వార్థం వీడి, సమాజహితం, రాష్ట్రక్షేమం కోరుకోవాలని, అదే ఏసుక్రీస్తు మనకు చూపిన సన్మార్గమని ప్రత్తిపాటి హితవుపలికారు. వ్యక్తిగత విద్వేషాలు, వైషమ్యాలు, పరనిందల్ని ప్రభువు మెచ్చడన్నారు. క్రీస్తుబోధనలు ఆచరణలో పాటిస్తూ, ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆ కరుణామయునికి ఇచ్చే గొప్పకానుకని ప్రత్తిపాటి తెలిపారు. సెమీక్రిస్మస్ ను ఘనంగా నిర్వహించిన పార్టీ ఎస్సీ సెల్ ప్రతినిధులందరికీ పేరుపేరునా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్



సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కొండా వీరయ్య, పట్టణ అధ్యక్షులు కుల్లి చిన్న బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి: ప్రత్తిపాటి

**- తల్లిదండ్రుల కంటే పసివారితో ఎక్కువ సమయం గడపడం అంగన్ వాడీ సిబ్బంది అదృష్టం.**

**- నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన మాజీమంత్రి.**

**- మహిళలకు సీమంతం, చిన్నారుల అక్షరాభ్యాసం, భోగిపండ్ల కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట డిసెంబర్-21 (లక్ష్యం న్యూస్):- తల్లిఒడిని మించిన లాలన, ప్రేమ అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు అందించాలని, అంగన్ వాడీ సిబ్బంది ప్రతి బిడ్డను కంటికి రెప్పలా చూడాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం యడ్లపాడు మండలం జగ్గాపురంలో రూ.15 లక్షలతో నిర్మించిన నూతన అంగన్ వాడీ భవనాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి.. అనంతరం అక్కడ నిర్వహించిన సీమంతం కార్యక్రమలో పాల్గొని మహిళలకు పసుపు-కుంకుమ, గాజులు, నూతన వస్త్రాలు అందించారు. తర్వాత చిన్నారులకు భోగిపళ్లు పోసి, వారితో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారులతో గడపడం దేవుడిచ్చిన వరంగా భావించండి అంగన్ వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్ని తమ సొంత బిడ్డల కంటే మిన్నగా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని, తల్లిదండ్రుల వద్ద కంటే తమవద్దే పిల్లలు ఎక్కువ సేపు ఉంటారనే వాస్తవాన్ని గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. చిన్నారుల్ని ఆడించి..లాలించి..వారికి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. పసివారితో గడపడం దేవుడిచ్చిన వరంలా, గొప్ప అదృష్టంలా భావించాలని, ఎన్ని అసంతృప్తులు, చికాకులు ఉన్నా అన్నీ



పక్కనపెట్టి, పిల్లల్ని ప్రేమగా అక్కున చేర్చుకోవాలన్నారు. జగ్గాపురం సమస్యలు పరిష్కరిస్తామని, కూటమిప్రభుత్వంలో ప్రజలకు అవసరమైన అన్ని వసతులు తప్పకుండా అందుతాయని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు, సమర్థత.. ప్రభుత్వ పథకాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని, స్వార్థపరులు, దోపిడీదారులైన రాజకీయ నాయకుల్ని నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రత్తిపాటి సూచించారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రాఘవయ్య, మద్దూరి శ్రీనివాసరావు రెడ్డి, శివరాం కృష్ణ, సర్పంచి ముద్దన తులసమ్మ, స్థలదాత రామారావు, గ్రామ పార్టీ నాయకులు పోపూరి శ్రీనివాసరావు, షేక్ బుడే, అంగన్వాడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంత కుమారి, అధికారులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య రక్షణే కూటమి ప్రభుత్వ తొలిప్రాధాన్యత : ప్రత్తిపాటి

**- ముఖ్యమంత్రి చూపిన మార్గంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ప్రజల అనారోగ్య సమసల్ని నయం చేస్తోంది : ప్రత్తిపాటి**
**- పేదలు అనారోగ్యంతో ఆసుపత్రుల పాలు కాకూడదన్నదే ప్రత్తిపాటి ఫౌండేషన్ లక్ష్యం**
**- రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి**
**- 40వ ఉచిత మెగా కంటి-గుండె వైద్య శిబిరాన్ని, పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, డిసెంబర్ -21 (లక్ష్యం న్యూస్ ):-** ప్రజల కనీస అవసరాలు తీర్చడం, ప్రజాప్రతినిధులుగా తమ బాధ్యతని, పేదలు ఎలాంటి అనారోగ్య సమస్యలతో ఆసుపత్రుల పాలై బాధపడకూడదన్న సదుద్దేశంతోనే ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రెండు చుక్కలతో జీవితాలను కాపాడుకోవచ్చనే వాస్తవాన్ని చిన్నారుల తల్లిదండ్రులు గ్రహించాలని, పల్స్ పోలియో ఆవశ్యకతను గుర్తించాలని ఆయన సూచించారు. ఆదివారం పురుషోత్తమపట్నంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర కంటి ఆసుపత్రి, ఆస్టర్ రమేశ్ ఆసుపత్రి వారు సంయుక్తంగా ఏర్పాటుచేసిన 40వ ఉచిత కంటి-గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రత్తిపాటి అనంతరం పట్టణంలోని ఆదిఆంధ్రా కాలనీలో పల్స్ పోలియో శిబిరాన్ని ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరం ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అనారోగ్య సమస్యలతో ప్రజలు బాధపడకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యం ప్రజల ఆరోగ్య రక్షణకోసం దేశచరిత్రలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి), ఎన్టీఆర్ వైద్యసేవల ద్వారా పాటుపడుతున్నారని, ఆయన చూపిన మార్గంలో తమవంతుగా నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవల్ని అందిస్తున్నట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. భవిష్యత్ లో ప్రజలెవరూ అనారోగ్య సమస్యలతో బాధపడకూడదన్న కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఆరోగ్యరంగంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టిందన్నారు. అనారోగ్య రహిత చిలక లూరిపేటే లక్ష్యంగా ప్రజలకు వైద్యసేవలు అందించడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

రెండు చుక్కలతో జీవితాంతం రక్షణ

రాష్ట్రవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపున్న 54 లక్షల మంది చిన్నారులకు కూటమిప్రభుత్వం పోలియో చుక్కలు వేయిస్తోందని, రెండు చుక్కలతో చిన్నారులకు జీవితాంతం రక్షణ లభిస్తుందనే నిజాన్ని ప్రతి తల్లీతండ్రీ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. పోలియో రహిత సమాజానికి అందరూ సహకరించాలని, ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ



నాయకులు ఇనగంటి జగదీష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, తోట బ్రహ్మస్వాములు, తోట రామ్మూర్తి, కంచర్ల శ్రీనివాసరావు, డాక్టర్ పెద్ది నవీన కృష్ణ, డాక్టర్ కిరీటి రతన్, డాక్టర్ రవి, మున్సిపల్ డి.ఈ అబ్దుల్ రహీమ్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమం, సామాజిక పోరాటం, వారసత్వం - సిపిఐ శతాబ్ద ఉత్సవాల వేడుకలు

## - దేశవ్యాప్తంగా గ్రామాల నుంచి

## పట్టణాలవరకు: సిపిఐ శతాబ్ద సంబరాలు

**మంగళగిరి డిసెంబర్ 21 ( లక్ష్యం న్యూస్)**
శతాబ్దం మార్గదర్శకంగా %-% కమ్యూనిస్టు పార్టీ ఘనత, పోరాటం, ఉత్సవం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్యభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. ఆదివారం మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు సయ్యద్ అబ్దుల్ రషీద్ స్మారక స్థూపానికి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. స్తూపం వద్ద గల పార్టీ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం బిజెపి, ఆర్ఎస్ఎస్ వారి విష సంస్కృతికి నిర్వచనం అని ఆయన అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసే అందుకే కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కొనుక్కున్నట్టు ఉందని ఆయన అన్నారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా అన్ని శాఖల పరిధిలో పార్టీ జెండాలను ఆవిష్కరిస్తూ శతాబ్ది ఉత్సవాలకు నాంది పలుకుతున్నట్లు ఆయన చెప్పారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం సయ్యద్ అబ్దుల్ రషీద్ చేసిన కృషి మరువలేనిదని ఆయన అన్నారు. గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ ఎంతో బలోపేతంగా ఉండేదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాల్లో సిపిఐ శాఖల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ శతాబ్ది వారోత్సవాలను జరుపుతున్నామని తెలిపారు. గత వందేళ్లుగా భారత కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం దేశ రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక రంగాలలో పోషించిన కీలక పాత్రను నేటి తరం ప్రజలకు వివరించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. సిపిఐ ఆవిర్భావం నుంచి కార్మికులు, రైతులు, కూలీలు, పేద ప్రజల హక్కుల కోసం సాగించిన పోరాటాలు, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ నిర్వహించిన ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కార్యక్రమాలు రూపొందించామని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం, వంటి విలువలను బలోపేతం చేయడంలో సిపిఐ పాత్రను వివరించేలా సభలు, చర్చా సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, చరిత్ర, ఉద్యమాలపై ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతూ యువత, విద్యార్థులు, మహిళలు విస్తృతంగా పాల్గొంటారని చిన్ని తిరుపతయ్య తెలిపారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శిలు యార్లగడ్డ వెంకటేశ్వరరావు కంచర్ల కాశయ్యలు మాట్లాడుతూ శతాబ్ద కాలం పాటు ప్రజల పక్షాన నిలిచి పోరాడిన సిపిఐ వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ శతాబ్ది కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామంలో అబ్దుల్ రషీద్ పార్టీ కార్యకర్తలను సమన్వయపరచుకుంటూ, పార్టీని ఎంతో బలవంతంగా ముందుకు నడిపించే నాయకుడిగా గుర్తింపు పొందారు. గ్రామ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, అవి పరిష్కారం పొందే వరకూ వెనుకడుగు వేయని ధైర్యవంతుడని ఆయనను ప్రశంసించారు. పార్టీ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన వ్యక్తిగా అబ్దుల్ రషీద్ సేవలను వారు కొనియాడారు. సిపిఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు లు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన అనంతరం నల్లధనాన్ని వెనక్కి తీసుకువస్తామని హామీ ఇచ్చి, వాస్తవంలో పెట్టుబడిదారులు%-%కార్పొరేట్ వ్యవస్థలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని వక్తలు తీవ్ర విమర్శలు గుప్పించారు. నిరుద్యోగ యువతను, రైతులను మోసం చేస్తున్న మోడీ ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం రోజు రోజుకీ పెరుగుతోందని వారు పేర్కొన్నారు. కార్మిక చట్టాలను



మారుస్తూ కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మళ్లిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తప్పకుండా స్పందిస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో సిపిఐ శతవసంత ఉత్సవాలు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రబాలెం గ్రామ శాఖ సిపిఐ పార్టీ సభ్యులు సయ్యద్ హుస్సేన్, షేక్ జలీల్, సయ్యద్ జానీ, మహమ్మద్ జిలాని, నూతక్కి గ్రామ శాఖ కార్యదర్శి షేక్ మదీనా, తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెళ్ళ వెంకటయ్య, పంతగాని మరియదాసు, భాష, గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగానికి మేలు చేయడంలో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా నిరూపించుకుంది : ప్రత్తిపాటి

**- పంట ఉత్పత్తుల నిల్వకోసం సకల హంగులతో జీడీసీఎంఎస్ భారీ గోదాము.**
**- జీడీసీఎంఎస్ యంత్రాంగం, రైతులకు మెరుగైన సేవల్ని పారదర్శకంగా అందించాలి.**
**- జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి నూతన గోదాము, దుకాణ సముదాయాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ - 21 (లక్ష్యం న్యూస్ ):-** రైతుల ప్రయోజనాల దృష్ట్యా, పంట ఉత్పత్తుల నిల్వకు ఉపయోగపడేలా రూ.5.60 కోట్లతో 2,600 టన్నుల సామర్థ్యంతో నిర్మించిన గోదాము దుకాణ సముదాయం ఇతర భవనాల్ని జీడీసీఎంఎస్ యంత్రాంగం ఎల్లప్పుడూ జిల్లా రైతాంగానికి అందుబాటులో ఉంచాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి సూచించారు. ఆదివారం ఆయన నరసరావుపేట సమీపంలో సత్తెనపల్లి రోడ్డులో జీడీ.సీ.ఎం.ఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారీ గోదాము, దుకాణ సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, డి.సి.ఎం.ఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబులతో కలిసి ప్రారంభించి, సభనుద్దేశించి మాట్లాడారు. సభ అనంతరం ప్రజాప్రతినిధులతో కలిసి ప్రైవేట్ ఆసుపత్రి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవువ్యవసాయానికి, రైతాంగానికి అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం ఉన్నంత కాలం అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. జిల్లా ప్రజాప్రతినిధులందరం రైతుల పక్షాన నిలుస్తున్నామని, వారి సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తున్నామని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జీడీసీఎంఎస్ యంత్రాంగం రైతులకు సేవలదించడంలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలన్నారు. నూతన సాగు విధానాలతో రాష్ట్ర వ్యవసాయాన్ని దేశానికే ఆదర్శంగా నిలపాలన్న సత్సంకల్పంతోనే ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు పంచసూత్రాలను ప్రవేశపెట్టారని, రైతాంగం వాటిని తూ.చ తప్పక అమలు చేస్తే వ్యవసాయంలో ఎదుర్కొనే ఒడిదొడుకుల్ని అధిగమించవచ్చన్నారు. విత్తనాలు, ఎరువులు సహా యాంత్రీకరణ పరికరాల అందజేత, మద్దతు ధర అమల్లో కూటమిప్రభుత్వం చేతల ప్రభుత్వంగా



నిలుస్తోందన్నారు. జీడీసీఎంఎస్ విభాగం రైతులకు ఉపయోగపడే విధానాలు, నిర్ణయాలతో పారదర్శ కంగా సేవలు అందించాలని ప్రత్తిపాటి ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, డీఎం హరిగోపాల్ , కూటమి నాయకులు, జిల్లా రైతు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



చిలకలూరిపేట డిసెంబర్ - 21 (లక్ష్యం న్యూస్):- నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాజీ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున నిర్వహించారు. వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా చిలకలూరిపేటలో విడదల రజిని నివాసం వద్ద ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ, మాజీ సీఎం వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ జగన్ రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా దేశ రాజకీయాల్లో కూడా ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారని అన్నారు. ఇచ్చిన మాట కోసం ప్రజల పక్షాన నిలబడి, ఢిల్లీ అధిష్టానాన్నే ఢీకొన్న ధైర్యశాలి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. విడిపోతే ఓడిపోతామనే భయాన్ని కూటమి నేతలకు చూపించిన ఏకైక నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. తదనంతరం విడదల రజిని నివాసం నుంచి ప్రభుత్వ ఆసుపత్రి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఫ్రూట్స్ పంపిణీ చేశారు. తదనంతరం యడ్లపాడు మండలం సొలస గ్రామంలో రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మద్దూరి విజయ బాలచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని విడదల రజిని ప్రారంభించారు. సొలస గ్రామంలో పర్యటించిన ఆమె వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ కార్యకర్తల సమక్షంలో కట్ చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన పార్టీ కార్యకర్తలకు విడదల రజిని ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# వేమూరు నియోజకవర్గంలో జగన్ జన్మదినంతో పాటు రచ్చబండ కార్యక్రమం




తెనాలి డిసెంబరు 21( లక్ష్యం న్యూస్ ,డెల్టా బ్యూరో ) మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53 వ, జన్మదిన సందర్భంగా వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి జన్మదినంతో పాటు, రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. చుండూరు మండలం దుండుపాలెం గ్రామంలో వైయస్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమంలో గ్రామంలోని పలు సమస్యల గురించి ఆయన గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అశోక్ బాబు మాట్లాడుతూ రానున్నది వైసీపీ ప్రభుత్వమేనని, ఇబ్బడి ముబ్బడిగా ఉన్న గ్రామ సమస్యలను, వైసిపి ప్రభుత్వం వచ్చాక, పరిష్కరిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు అందించిన ఘనత ఉన్నదని, ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల శ్రేణులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా ఐవి నాగమణి ఉద్యోగవిరమణ వేడుక

**- అంకిత భావం, క్రమశిక్షణకు మారుపేరు ఐవి నాగమణి ఎంఈవో సురేష్ అన్నారు.**




**మాచర్ల ఇంచార్జ్ 21 డిసెంబర్ (లక్ష్యం న్యూస్)**
పల్నాడులో 36 సంవత్సరాలుగా విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకొచ్చి, వారికి విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించి, మంచి భవిష్యత్తుకు పునాది వేసిన గొప్ప గురువు ఐవి. నాగమణి అని మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ అన్నారు. ఈనెలాఖరులో ఉద్యోగ విరమణ చేయనున్న కొప్పునూరు జిల్లా పరిషతన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐవి నాగమణి ఉద్యోగ విరమణ వేడుక పట్టణంలోని నరిశెట్టి కల్యాణ మండలపంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి అల్లి సురేష్ పాల్గొని మాట్లాడుతూ టీచర్‌గా, ప్రధానోపాధ్యాయురాలుగా వివిధ పాఠశాలల్లో పనిచేసిన నాగమణి తోటి ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, పాఠశాలల అభివద్ధికి కషిచేసి, విద్యార్థులు సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగడానికి, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దే, ప్రేరణనిచ్చే, ఉత్తమ పౌరులుగా మార్చే మార్గదర్శకురాలు ఐవి నాగమణి అని కొనియాడారు. నాగమణి ప్రధానోపాధ్యాయురాలుగా మాచర్లలో ఎక్కువకాలం పనిచేశారని, పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ, మట్టిలో మాణిక్యాలను వెలికితీసి వారిని ఉన్నత స్థానాలకు చేర్చిన ఘనత ఆమెకు దక్కుతుందన్నారు. డిప్యూటీ డిఇవో గాదె రామకృష్ణారావు మాట్లాడుతూ ముఖ్యంగా బాలికల పాఠశాలలో నాగమణి పనిచేసి, బాలికల ఉన్నతస్థాయికి ఎదిగేందుకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించారన్నారు. సన్మానగ్రహీత ఐవి నాగమణి మాట్లాడుతూ తల్లిదండ్రుల నుండి వచ్చిన క్రమశిక్షణే తనను అంకితభావంతో పనిచేసేలా చేసిందన్నారు. ఈ ప్రాంతంలోనే చదువుకొని, ఇక్కడే ఉద్యోగం చేసి, రిటైర్డు అవటం ఆనందంగా వుందన్నారు. ఎంతో మంది ఆప్తులను, మిత్రులను సంపాదించుకున్నానని, వారందరి సహాకారంతో నా ఉద్యోగ కాలం ప్రశాంతంగా గడిచిపోయిందన్నారు. అనంతరం ఐవి నాగమణి, సత్యనారాయణ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు పాల్గొన్నారు.

# నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రత్తిపాటి




చిలకలూరిపేట,డిసెంబర్ - 21, (లక్ష్యం న్యూస్)లి:- జగ్గాపురం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నారా బ్రాహ్మణి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. తదనంతరం విద్యార్థినులు ఏర్పాటుచేసిన కేక్ ను ప్రత్తిపాటి కట్ చేసి విద్యార్థినులకు,స్థానిక మహిళలకు తినిపించి, బ్రాహ్మణి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆలోచనలో ఆధునికతను, ఆచరణలో మానవీయతను జోడించి హెరిటేజ్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా వారు అందిస్తున్న సేవలు అమోఘం అని, స్ఫూర్తిదాయక నాయకురాలు నారా బ్రాహ్మణిని,వారు చేస్తున్న సేవలు ఎంతోమందికి మార్గదర్శకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు జగ్గాపురం ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్వాధీనం వ్యక్తి అరెస్ట్




**చీరాల డిసెంబర్ 21 లక్ష్యం న్యూస్**
ఆర్ పి ఎఫ్ చీరాల బాపట్ల సిబ్బందుల సంయుక్త తనిఖీలలో 50 వేల రూపాయల విలువ గలిగిన 10 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చీరాల రైల్వే పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఆదివారం సాధారణ తనిఖీలలో భాగంగా రైలు నెంబర్ 18189 తాత నగర్ ఎక్స్ప్రెస్ లోని జనరల్ బోగీలో బాపట్ల చీరాల మధ్యన గల ఈపురుపాలెం హాల్టు వద్ద నల్ల బ్యాగు కలిగి ఉన్న ఒక్క వ్యక్తిని అనుమానించి తనిఖీలు నిర్వహించగా 10 కిలోల గంజాయి పట్టుబడినట్లుగా పోలీసులు నిందితుడి పేరు ఆసిన్ సుబ్బు గాను, విజయనగర ప్రాంతం నుండి గంజాయిని ఇతర దక్షిణాది రాష్ట్రాలకు తరలిస్తున్నట్లుగా విచారణలో తెలిసిందని రైల్వే పోలీసులు వెల్లడించారు. డి ఎస్ ఆర్ పి జి మురళీధర్ సూచనల మేరకు ఒంగోలు ఐఆర్పి ఎస్.కె మౌలా షరీఫ్ పర్యవేక్షణలో చింత కొండయ్య సిబ్బంది, ఇంకా ఈగల్ టీం వారు దాడులు నిర్వహించి గంజాయిని పట్టుకున్నట్లుగా వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడ్ని రిమాండ్ కు పంపినట్లుగా వివరించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO